SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా

303453

ఆంధ్రపత్రిక

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
మీ పేపరు, ఆంధ్ర పత్రిక.

FOUNDER UDHARAKA K. NAGESWARARAO

తేదీ లేదు — విజయవాడ మంగళవారం 24-2-1970 Regd H. No. 506 THE ANDHRA PATRIKA పుటలు 56 సంచిక 319 6 పుటలు 12 పైసలు

ఏప్రిల్ నుంచి రైలుప్రయాణఛార్జీలు, సరకురవాణా రేట్లు హెచ్చింపు

లోక్‌సభలో 70-71 రైల్వే బడ్జెట్ ప్రతిపాదిస్తూ నందా వెల్లడి: రు. 39 కోట్ల అదనపు రాబడి

300 కిలోమీటర్లకు మొదటి తరగతి 2.45, రెండవ తరగతి 1.70, మూడవ తరగతి 0.80 పెంపు; ప్లాట్‌ఫారంటిక్కెట్ ఇకనుంచి 25 పైసలు

రవాణా రేట్లు 2 నుంచి 7 శాతం పెరుగుదల: బడ్జెట్‌లో రు. 23 కోట్లు మిగులు; సాధారణ రెవెన్యూకు రు. 167 కోట్లు తరలింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

వచ్చే ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అన్ని తరగతుల రైల్వేటిక్కెట్ల ఛార్జీలు, రవాణా రేట్లు పెరుగుతాయి. దీనివల్ల 1970-71 లో రైల్వేలకు అదనంగా రు. 39 కోట్లు ఆదాయం లభిస్తుంది.

రైలు ప్రయాణ ఛార్జీలు ప్రతి 300 కిలోమీటర్లకు ఎ. సి. రు. 11-75, మొదటి తరగతి 2.45, ఎ. సి. ఛైర్‌కార్ 5.20, రెండవ తరగతి మెయిల్ లేదా ఎక్స్‌ప్రెస్ 1-70, స్యాసింజర్ రు 1-70, మూడవ తరగతి మెయిల్ లేదా ఎక్స్‌ప్రెస్ 80 పైసలు, ప్యాసింజర్ 30 పైసలు ఇప్పటి ఛార్జీలమీద పెంచుతారు. ప్లాట్‌ఫారం టికెట్ 25 పైసలవుతుంది. మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో సీజన్‌టికెట్ల రేట్లు, స్లీపర్ బెర్తుల ఛార్జీలు కూడా పెంచుతున్నారు.

కొత్త రైల్వే మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు తొలి (70-71) రైల్వే బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పిస్తూ టిక్కెట్ల రేట్లను, రవాణా రేట్లను క్రమబద్ధం చేయడంవల్ల జనసామాన్యానికిగాని, వ్యాపారస్తులకుగాని ఎక్కువగా దెబ్బతగలదని చెప్పారు.

రైల్వేల అభివృద్ధి ప్రణాళికకు చేయనలచిన రు 1525 కోట్ల ఖర్చులో రు 940 కోట్లు రైల్వే సేకరించుకోవలసి వస్తుందనీ, ఇప్పుడే రేట్లను పెంచకపోతే, సూత్రవణాళిక దెబ్బతింటుందని శ్రీ నందా తెలిపారు.

అన్ని తరగతుల — ఎయిర్‌కండిషన్డ్, మొదటి తరగతి, ఎయిర్‌కండిషన్డ్ చైర్‌కార్స్ రెండవ తరగతి, మూడవ తరగతి—స్యాసింజర్ రేట్లను పెంచారు.

బొంబాయి కలకత్తా, మద్రాసులలోని సీజన్ టిక్కెట్ల రేట్లు, మూడవ తరగతిలో పడక వసతి రేట్లుకూడా హెచ్చాయి.

ప్లాట్‌ఫారం టిక్కెట్టును ఇరవై పైసల నుంచి 25 పైసలకు పెంచారు.

ఆదనపు ఆదాయం అవసరాలను దృష్టిలో పెట్టుకుని రవాణా ప్రతిపదిక విధానాన్ని క్రమబద్ధం చేశారు. వివిధ రకాల పార్శిల్స్ రేట్లను పెంచారు.

వార్తాపత్రికల రవాణా రేటునుకూడా పెంచారు 200 కిలోమీటర్లకు ప్రస్తుతం రు 2.57 వంతున వసూలు చేస్తున్నారు. ఇకముందు ఈ రేటు రు. 3—02 అవుతుంది.

ఈ ప్రతిపాదనలలో సామగ్రి రవాణా ద్వారా రు. 25.50 కోట్లు, టిక్కెట్లద్వారా రు. 11.25 కోట్లు, ఇతర కోచింగ్ ఛార్జీల ద్వారా రు. 2.25 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుంది.

ప్రస్తుతం ఆదులలో ఉన్న రేట్లవల్ల రైల్వేలకు రాగల ఆదాయం నిరుదుకంటే 70—71 లో రు. 33 కోట్లు అదనంగా వస్తుంది. ఇదీగా కొత్తరేట్లవల్ల రు. 39 కోట్లు అదనంగా రాబడి వస్తుందని అంచనా. ఈ మొత్తంలో 1970—71 లో రైల్వేల మొత్తం ఆదాయం రు. 1000 కోట్లుదాటి రు. 1022 కోట్లవరకు చేరగలుంది.

సాధారణ రెవిన్యూకు రు. 167.09 కోట్లు బదిలీ చేసిన అనంతరం రైల్వేబడ్జెట్‌లో రు. 22.38 కోట్లు మిగులు ఉంటుంది.

వర్తమాన సంవత్సరం 1969—70 రు. 12.55 కోట్లు లోటులో ముగుస్తుంది. అయితే మొదట ఈ ఏడాది రు. 1.01 కోట్లు మిగులు ఉంటుందని అంచనా చేశారు. కాని రు. 12 కోట్లకుపైగా లోటు ఏర్పడుతోంది.

టిక్కెట్ల రేట్లు, రవాణా రేట్లతో పాటు కూలీలను శ్రీ నందా పనిచేసే ప్రదేశాన్ని రద్దు చేయడంగా అభివర్ణించారు. ప్రయాణికులకు చెల్లించవలసిన రుసుములు, రవాణా ఛార్జీల పెంపుదలను పార్లమెంట్‌లోని విపక్షాల నాయకులు విమర్శించారు.

ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లో జరిగిన ఈ హెచ్చింపులు "అసాధారణమైనవి" అని, మార్క్సిస్టు పార్లమెంట్ సభ్యుడు శ్రీ కె. ఆనందన్ నంబియార్ పేర్కొన్నారు. డిపెండెంట్లు చెల్లింపులో ఉన్నట్లు చెప్పబడుతున్న లోటు కృత్రిమమైన లోటులని, రైల్వే వ్యవస్థను మరింత సమర్థంగా పనిచేయించి, దుబారాను అక్రమాలను నివారిస్తే ఈ లోటును పూడ్చవచ్చునని ఆయన అన్నారు.

ఇప్పటికి అధికారం మారుతున్న ప్రజలకు ఈ ప్రయాణ, రవాణా రుసుములు హెచ్చింపు మరింత హాని చేస్తుందని, ధరలు పెరుగుతాయని ఆయన విమర్శించారు.

జార్జ్ ఫెర్నాండెజ్ విమర్శ

ఈ బడ్జెట్‌లో కొత్తదేమీ లేదని, పార్లమెంట్ సభ్యుడు ఎస్. ఎస్. పి. ప్రధానకార్యదర్శి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. మూడవతరగతి ప్రయాణీకులు, స్యాసింజర్లు ప్రయాణీకులు బాధకు లోనౌతారన్నారు. కాగా సామాన్య ప్రజలకు రైల్వేల మీద మరుగు అవుతున్న మూడవ ఏ మాత్రం యీ రవాణా 55 లక్షల టన్నులకు మించదు. రవాణాఛార్జీల ఆదాయం రు. 10 కోట్లు తగ్గింది. కాని బడ్జెట్ అంచనాలకన్నా ప్రయాణ ఛార్జీలపై రు. 9.25 కోట్లు అదనపు ఆదాయం లభించింది.

అయితే మొత్తంమీద బడ్జెట్ అంచనాలన్నా రు. 3.75 కోట్లు ఆదాయం హెచ్చుగా వచ్చింది. సాధారణ నిర్వహణ ఖర్చులు సుమారు రు. 17.7 కోట్లు పెరిగాయి. సరుకుధర పెరగడంవంటి కారణాలవల్ల కూడా ఖర్చు పెరిగింది.

వర్తమాన సంవత్సరంలో సాధారణ రెవిన్యూకు రైల్వేయివ్వవలసివున్న రు158.43 కోట్లతోను రు. 12.55 కోట్లు లోటు నిర్వహించింది. రైల్వే రెవిన్యూ రిజర్వు నిధిలో రు. 2.84 కోట్లు మాత్రమే ఉంది. అందుచేత 1969—70 వాటాను చెల్లించడానికి, సాధారణ రెవిన్యూల నుంచి రైల్వే రు. 9.85 కోట్ల బుణాన్ని తీసుకుంటుంది.

రైల్వేమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు

మిగతా 6 పేజీలో

అన్ని తరగతుల రైలు టిక్కెట్ల ధరలు పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: అన్ని తరగతుల రైలుటిక్కెట్ల ధరలను పెంచుతూ, రైల్వేశాఖామంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు లోక్‌సభలో రైల్వేబడ్జెట్ ప్రవేశపెట్టారు.

మూడు వందల కిలోమీటర్ల ప్రయాణానికి ప్రస్తుత రుసుములు, కొత్త రుసుములు ఈ క్రింద యివ్వబడ్డాయి.

	ప్రస్తుత రుసుములు	కొత్త రుసుములు
ఎయిర్ కండిషన్డ్	రు. 54.25	రు. 64.00
మొదటి తరగతి	రు. 29.05	రు. 31.50
ఎయిర్ కండిషన్డ్ చెయిర్ కార్	రు. 16.80	రు. 22.00
రెండవ తరగతి మెయిల్/ఎక్స్‌ప్రెస్	రు. 16.80	రు. 18.50
రెండవ తరగతి (అర్డినరీ)	రు. 14.30	రు. 16.00
మూడవ తరగతి మెయిల్/ఎక్స్‌ప్రెస్	రు. 9.60	రు. 10.40
మూడవ తరగతి (అర్డినరీ)	రు. 7.50	రు. 7.80

(ఉదాహరణకు, ఢిల్లీనుంచి మద్రాసుకు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో మూడవ తరగతిలో ప్రయాణం చేసేవ్యక్తి రు. 54.10 చెల్లించవలసి వుంటుంది. ఈ రుసుము ప్రస్తుతం రు. 50.95 ఉన్నది. ఆ ప్రయాణీకుడు మొదటి తరగతిలో ప్రయాణిస్తే రు. 171.50 చెల్లించవలసి వుంటుంది. ఈ రుసుము యిప్పుడు రు. 160.00 ఉన్నది.)

నెలవారి సీజన్ టిక్కెట్లు: బొంబాయి, కలకత్తా, మద్రాసు ప్రాంతాలలోను యితర ప్రాంతాలలోను నెలవారీ సీజన్ టిక్కెట్ల ధరలు స్వల్పంగా పెంచబడ్డాయి. ఉదాహరణకు బొంబాయిలో 20 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసే వ్యక్తి తన నెలవారీ సీజన్ టిక్కెట్టుకు యిక 9 రూపాయలు చెల్లించవలసి వుంటుంది. ఆ టిక్కెట్టు రుసుము యిప్పుడు రు. 7.90 ఉన్నది.

రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ కండిషన్డ్ తరగతిలో ప్రయాణించే వ్యక్తి 3 వందల రూపాయలు, ఎయిర్ కండిషన్డ్ చెయిర్‌కార్‌లో ప్రయాణించేవ్యక్తి వందరూపాయలు చెల్లించవలసి ఉంటుంది. ఈ రుసుములు యిప్పుడు వరుసగా 280 రూపాయలు, 90 రూపాయలు ఉన్నాయి.

తాజా ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ కండిషన్డ్ తరగతి 5 రూపాయలు, మొదటి తరగతికి 2 రూపాయల, మూడవ తరగతి 1 రూపాయి ఆదనంగా వసూలు చేయబడతాయి.

మూడవ తరగతి స్లీపర్ రుసుములు యీవిధంగా పెంచబడినాయి:

త్రీటయర్: ఒక రాత్రికి 5 రూపాయలు, అంతకుమించి 8 రూపాయలు. ఇప్పుడు మొదటి రాత్రికి 4 రూపాయలు, తదుపరి ప్రతి రాత్రికి 3 రూపాయలు చెల్లించవలసి వుంటున్నది.

టూటయర్: మొదటి రాత్రికి 5 రూపాయలు, ఆ తర్వాత ప్రతి రాత్రికి 4 రూపాయల చొప్పున చెల్లించవలసి వుంటుంది. ప్రస్తుతం ప్రతిరాత్రికి 4 రూపాయల చొప్పున చెల్లించవలసి వుంటున్నది.

ప్లాట్‌ఫారం టిక్కెట్ల ధరలు ప్రస్తుతం వున్న 20 పైసల నుంచి 25 పైసలకు పెంచబడ్డాయి.

పార్శిళ్లు

వివిధరకాల పార్శిళ్ల ధరల స్కేళ్లు ఈ దిగువ విధంగా పెంచబడ్డాయి:

1. పూర్తిపార్సిల్‌రేట్లు 1వ స్కేలు
2. తూలపాకాలు, మొదలైనవి 2వ స్కేలు
3. ఖరీదైన పండ్లు 3వ స్కేలు
4. నగం పార్సిలురేట్లు 4వ స్కేలు
5. కాయగూరలు, పుష్పాలు, వగైరా. 5వ స్కేలు
6. పాలు మొదలైనవి 6వ స్కేలు
7. రిజిస్టరయిన వార్తా పత్రికలు మొదలైనవి 7వ స్కేలు
8. నాట్లోవంతు పార్సిళ్లు 8వ స్కేలు
9. లగేజి రేట్లు ఎ స్కేలు

ఈ కొత్తస్కేళ్లు క్రమబద్ధం చేయబడిన కొత్త వస్తు రవాణా రుసుముల స్వరూపానికి చెందినవి. ఇందులో ప్రస్తుతం విధించబడుతున్న 20 శాతం అనుబంధ రుసుములుకూడా కలిసి వున్నవి. ఉదాహరణకు, రిజిస్టరయిన వార్తాపత్రికలను 2 వందల కిలోమీటర్ల దూరం తీసుకుపోవడానికి అయ్యే రుసుమును ప్రస్తుతం వున్న 2.57 రూపాయల నుంచి 3.02 రూపాయలకు పెంచడం జరిగింది.

తాజా పండ్లు, కాయగూరల వ్యాగన్లకు అసలులో వున్న ప్రత్యేక రేట్లు 30 శాతం పెరుగుతాయి. అంటే డజను నారింజలుగాని, అరటి పండ్లుగాని ఢిల్లీనుంచి నాగపూర్ లేదా భుసావల్‌కు రవాణా చేయాలంటే ఆయ్యే రవాణా రుసుము 3

మిగతా 6 వ పేజీలో



మృతవీరుల స్మారక చిహ్నాల శంకుస్థాపన సందర్భంగా

హైదరాబాదు మేయర్ సహా 14 మంది ప్రముఖుల అరెస్టు

రాళ్లురువ్వినజనం పైబాష్పవాయువు: పలువురు పోలీసుఅధికారులకుగాయాలు; 25 బస్సులు భస్మం

(అంధ్రపత్రిక ప్రత్యేకం)

హైదరాబాదు, ఫిబ్రవరి 23:

రాష్ట్ర శాసనసభ భవనానికి ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లో "తెలంగాణా మృతవీరుల స్మారకి ఫలకాన్ని ఉంచడానికి ప్రయత్నించినందుకు" హైదరాబాద్ నగర పాలక సంఘం అధ్యక్షుడు (మేయర్) ఎన్. శ్రీనివాసరావు సహా పోలీసులు ఈ ఉదయం 14 మందిని అరెస్టు చేశారు.

ఈ సందర్భంలో పోలీసులపై రాళ్ళురువ్విన జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఏ నిషేధాజ్ఞలనుధిక్కరించిశాసనసభభవనానికి ఎదురుగా ఉన్నఉద్యానవనంలోతెలంగాణా మృతవీరుల స్మృతి చిహ్నానికి శంకుస్థాపన జరుపయత్నం చేసినందుకు నగరపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణను, శాసన సభ్యుడు శ్రీ మాణిక్యరావును, నగరపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు ఇ.పి. పద్మనాభన్, రామ్‌దేవ్, డా. బి.కె. నాయక్‌లను మరో ముగ్గురిని నేటి ఉదయం పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

నిన్ననే పోలీసులు వచ్చి, శాసనసభ ఎదుట ఉన్న ఉద్యానవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ రోజు ఉదయం 9 గంటల నుంచి ఆ ప్రాంతంలో రాకపోకలను నిరోధించారు. దాదాపు 10.30 గంటల వేళ మేయర్, మరికొందరు మేయర్ కారులో వచ్చి, మృతవీరుల స్మారక చిహ్నం ఉంచవలసి వచ్చినదని కారులోనుంచి కిందకు దింపారు. అంతలోనుండి పార్కు చుట్టుప్రక్కల రాళ్ళు రువ్వడం ప్రారంభమైంది. రాళ్లు రువ్వుతున్నవారిని తరమడానికి పోలీసులు వెడుతూండగా, కారులో మేయర్ వచ్చారు. పోలీసు డిప్యూటీకమిషనర్ శ్రీ సుబ్రహ్మణ్యం, మేయర్, శాసనసభ్యుడు శ్రీ మాణిక్యరావుగారల మధ్య కొంత చర్చ జరిగింది. రాళ్ళు వర్షం కురవడం కోసం పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. మేయర్ బృందాన్ని నిర్బంధంలోకి తీసుకునే ముందు పునాదిరాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తాను శంకుస్థాపన చేశానని, ఇక పర్యవసానంలోకి తీసుకోవచ్చని మేయర్ శ్రీ లక్ష్మీనారాయణ అప్పుడు ప్రకటించారు. తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు డా. సుత్రి వెన్నారెడ్డి, శాసనసభ్యుడు శ్రీ ఎం.ఎం. హాషిం తక్కువ సమయంలో ఉన్నారు. వారు ఎందుకు వచ్చారని పోలీసు అధికారి ప్రశ్నించగా తాము నిషేధాజ్ఞల ఉల్లంఘన కార్యక్రమంతో పాల్గొనడానికి వారేదని డా. వెన్నారెడ్డి అన్నారని అందువల్ల వారిని ఇద్దరిని నిర్బంధంలోకి

(మిగతా 6 వ పేజీలో)

నేడే "బంద్"

ప్రజాసమితి పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 23: హైదరాబాదు మేయర్‌ను అరెస్టుచేసినందుకు, పోలీసుల అత్యాచారాలకు నిరసన తెల్పేందుకు జంటనగరాలలో రేపు బంద్ పాటించవలసిందిగా తెలంగాణా ప్రజా సమితి నేడు పిలుపు ఇచ్చింది.

ప్రజాసమితి అధ్యక్షుడు డా. చెన్నారెడ్డి రేపు నిర్వహించే ప్రకటిస్తూ, తెలంగాణా మృతవీరుల స్మారకచిహ్నానికి శంకుస్థాపన జరుపడం కోసమని వెళ్లిన ప్రజలపై పోలీసులు లాఠీఛార్జి జరిపినందుకు, నాయకులను అరెస్టు చేసినందుకు నిరసన తెల్పవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రేపు బంద్ పాటించవలసిందిగా తెలంగాణా న్యాయవాది కార్యవాహణ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీకాంతన్ కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

3 వ కాలం తీసివాయి

పన్నుకుంటున్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామ్యవాదానికి అర్థంతో వ్యతిరేకమైన బడ్జెట్ యిది అని జనసంఘం ప్రధాన సచివుడు శ్రీ శ్రీ చంద్ గోయల్ అన్నారు. రక్షణతడుకు ఫీజు రద్దు, రైల్వేల నిర్వహణలో అక్రమాలు నివారణం రెవిన్యూలో పన్నుతప్పు భారీ లోటు నిర్మించిందని, ఆయన విమర్శించారు.

సామాన్య ప్రజానీకాన్ని దెబ్బతీసే విధంగా ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌కు శ్రీ నందా అలంకారంగా నిరూపణమువుతారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ గుల్జారీలాల్‌నందా బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, ప్రయాణ రుసుములు, రవాణా రుసుములు క్రమబద్ధీకరణ పథకాన్ని పెర్కొనినప్పుడు ప్రతిపక్ష సభ్యులు "సిగ్గు సిగ్గు" అని కేకలు వేశారు.

దౌర్జన్యకాండ

కేంద్ర కార్యాలయాలమీద గుంపుల దాడి

హైదరాబాదు, ఫిబ్రవరి 23: తెలంగాణా మృతవీరుల స్మారక చిహ్నానికి శంకుస్థాపన సందర్భంలో జంటనగరాలలో నేటి ఉదయం ఆగి పోయిన బస్సుల రాకపోకలు సాయంకాలం నాలుగు గంటలనుంచి యథాతథంగా నడవడం ప్రారంభించాయి.

నేడు రాజధానిలో తెలంగాణా ఆందోళన కారులు జరిపిన విధ్వంసకాండను గురించి పి. టి. ఐ. విలేఖరి కింది విధంగా తెలియజేస్తున్నాడు:

అబిడ్స్‌లోని చిరాగ్‌ఆలీ గొందిలో వున్న విద్యుత్ శాఖ సర్కిల్—ఆఫీసులోని సామానులకు గుంపుల నిప్పు పెట్టాయి. అగ్నిమాపక దళం అక్కడికి వెళ్ళి మంటలను ఆర్పివేసినట్టు అధికార వర్గాలు చెప్పాయి.

ప్రాంతీయ లేబర్ కమిషనర్ కార్యాలయం నడుపంలో వున్న రెండు సైకిళ్లకు గుంపులు నిప్పుపెట్టాయి. మరికొన్నింటిని ధ్వంసం చేశాయి. తన సైకిల్ తగులబడి పోకుండా కాపాడుకోవాలని ప్రయత్నించిన ఒక ఆఫీసు స్టెనోగ్రాఫర్‌కు ఒళ్ళు కాలింది.

లేబర్‌కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ ఆఫీసుగేటును, ఆఫీసు పేరు వున్న బోర్డును గుంపు ధ్వంసం చేసినట్టు చెప్పారు. ఆధ్యక్ష వర్తక ఆఫీసు నౌకర్లు ఆఫీసు ప్రధాన ద్వారాలకు తాళాలు వేసి, గుంపులు లోపలికి చొరబడకుండా నివారించారన్నారు.

హైదర్‌గూడాలోని కేంద్ర ప్రభుత్వం కంపెనీల రిజిస్ట్రారు కార్యాలయం మీద కూడా దాడి జరిగింది. ఆఫీసు ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఆందోళనకారులు ఫైరైటర్లను, డూప్లికేటర్ యంత్రాన్ని ధ్వంసం చేశారని రికార్డులు నాశనం చేశారని, సామానులు విరగగొట్టారని, కిటికీ అద్దాలు బద్దలు కొట్టారని చెప్పారు.

ఎర్రగడ్డ అధికారి కార్యాలయంలో వున్న పాక పూర్తిగా కాలిపోయినట్టు ఆఫీసు ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

వతే మైదాన్‌కట్ట టెస్టింగ్ కోర్టు చుట్టూ వున్న తడికలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. కాని దానిని ఆక్కడి వారు వెంటనే ఆర్పివేశారు.

కాస్తి రోడ్డు మీద అడ్డంగా రాళ్లు వగైరాలు వేశారు. ఒక చోట రోడ్డు మధ్యగా చెత్తను గుట్టగా పేర్చి నిప్పు పెట్టారు.

సామాన్య ప్రజలను కృంగదీసే బడ్జెట్

సోషలిజం బండారాన్ని ప్రజలు యిప్పుడు గుర్తిస్తారని ప్రతిపక్షాల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: రైలు ప్రయాణీకులు చెల్లించవలసిన రుసుములు, రవాణా ఛార్జీల పెంపుదలను పార్లమెంట్‌లోని విపక్షాల నాయకులు విమర్శించారు.

ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లో జరిగిన ఈ హెచ్చింపులు "అసాధారణమైనవి" అని, మార్క్సిస్టు పార్లమెంట్ సభ్యుడు శ్రీ కె. ఆనందన్ నంబియార్ పేర్కొన్నారు. డిపెండెంట్లు చెల్లింపులో ఉన్నట్లు చెప్పబడుతున్న లోటు కృత్రిమమైన లోటులని, రైల్వే వ్యవస్థను మరింత సమర్థంగా పనిచేయించి, దుబారాను అక్రమాలను నివారిస్తే ఈ లోటును పూడ్చవచ్చునని ఆయన అన్నారు.

ఇప్పటికి అధికారం మారుతున్న ప్రజలకు ఈ ప్రయాణ, రవాణా రుసుములు హెచ్చింపు మరింత హాని చేస్తుందని, ధరలు పెరుగుతాయని ఆయన విమర్శించారు.

ప్రజాసామాన్యం పట్ల ప్రధాని ఆందోళన అన్నది, అధికారంలో ఉండడానికి ఒక ఉపకరణం మాత్రమేనని సామాన్య ప్రజానీకం భ్రమలు గుర్తిస్తారని, అందువల్ల యీ బడ్జెట్ ప్రభుత్వానికి ఒక దుష్టరుసనివలెఉదయిస్తుందన్నారు. పైపై మాటలకు ప్రజలు యింక సంతృప్తి చెందరని, ప్రభుత్వం లక్ష్యపెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

సామ్యవాద వ్యతిరేక బడ్జెట్

సోషలిస్టు విధానాలను ఎనుసు అన్నారని

మిగతా 7 వ పేజీలో

భ్రమలు తొలగించే బడ్జెట్

తాను, తన ప్రభుత్వం మాత్రమేసామాన్య ప్రజానీకం పక్షాన ఉన్నామంటూ శ్రీమతి గాంధీ ప్రకటించుకున్న "మధ్యమ రైల్వే బడ్జెట్" ప్రేలిపేసిందని, స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎస్. కె. తర్కారియా పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలవల్ల పేద ప్రజలు, నిరుద్యోగ ప్రాంతాలలో నివసించే ప్రజానీకం తీవ్రంగా దెబ్బతింటారని ఆయన అన్నారు. ముడి రవాణా చార్జీల పెంపకం వల్ల ముడిపదార్థాల ధరలు పెరిగి, వినియోగదారులు దెబ్బతింటారని ఆయన విమర్శించారు.

ప్రజాసామాన్యం పట్ల ప్రధాని ఆందోళన అన్నది, అధికారంలో ఉండడానికి ఒక ఉపకరణం మాత్రమేనని సామాన్య ప్రజానీకం భ్రమలు గుర్తిస్తారని, అందువల్ల యీ బడ్జెట్ ప్రభుత్వానికి ఒక దుష్టరుసనివలెఉదయిస్తుందన్నారు. పైపై మాటలకు ప్రజలు యింక సంతృప్తి చెందరని, ప్రభుత్వం లక్ష్యపెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

హిందీ సామ్యవాద :

సెప్రాహాబాగ్రానికి చట్టరీత్యా గుర్తింపు

పార్లమెంటులో డి. ఎం. కె. చేతీర్మానం

అకాలీదళ్ మద్దతు: కరుణానిధి వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 23:

హిందీయేతర ప్రాంతాలపై హిందీని రుద్దడం జరగదని కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ యిచ్చిన హామీని చట్టబద్ధమైన గుర్తింపునకోసం తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు డి. ఎం. కె. పార్లమెంటులో ప్రతిపాదించవచ్చునని, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడిక్కడ చెప్పారు.

అలాంటి తీర్మానం వస్తే అకాలీదళ్ దానికి మద్దతునిస్తుందని, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ తమకు చెప్పి యున్నారని, ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియ జేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీ కామరాజు, ఆయన సహచరులు మద్దతు

(మిగతా 3 వ పేజీలో)

అమ్మకము

ఇంటర్నేషనల్ ట్రాక్టర్ — 1969 మోడల్ 275 అమ్మబడును. వివరములకు: బి. జి. రాధాకృష్ణ, 8, లాంసింగ్‌మొదలి వీధి, పెరంబూరు, మద్రాస్—11, వారితో సంప్రదించండి.

కాఫీ బోర్డు

డిప్యూటీ సీఏ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు, మైసూరు రీజియన్ (H. Q.) బెంగుళూరు.

గోనెల టెండరు నోటీసు

విజయవాడ, కాఫీ బోర్డు పూల్ సేల్స్ డిపోపట్ల విస్తరువున్న [ఒకదఫా ఉపయోగించిన] 101.60cms × 71.12cms సైజుగల 12,000 భారీ గోనె సంచులు కొనుటకై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

ఇతర వివరములు, అసిస్టెంట్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్, కాఫీ బోర్డు, నెం. 4, డాక్టర్ థామస్ రోడ్, టి.నగర్, మద్రాస్—17, వారి ద్వారా తెలిసికొనవచ్చును. బెంగుళూరు నందలి కాఫీ బోర్డు ఆఫీసునందు టెండర్లు అందుకొనుటకు ఆఖరుతేది 12-3-1970 సాయంత్రం 4 గంటలు.

డి. రఘురామ్‌రావు,
డిప్యూటీ సీఏ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు,
(మైసూరు రీజియన్.)
హెడ్ క్వార్టర్స్: బెంగుళూరు.
తేది 12—3—1970.

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1 బిల్హణీయము: మిత్రవిరోధముతోఁ దొలుదొలుత మొదలిడి సుఖోదర్కమగు అనేక బందల అద్భుత విషయాలు. రూ. 5-00
2 అద్భుతపద్యకథలు: మీరు కవ్వడానికి యితరులు మెచ్చగా నమ్మించేటానికి కొన్నివందల పద్యాంతర్గత కథలు. రూ. 3-50.
3. చదువరులు: దిన్నపరిశ్రమలకు సత్ఫలికి సంబంధపడిన పద్యకథల సరుకులు, సుబోధకోసమే విభాగాలు రూ. 3-50.
4. మంత్రశక్తి: మీకోర్కెలు నెరవేర్చుకోవడానికి విచిత్రమంత్రాలు వాటి అద్భుత మహిమలు సాధనమార్గాలు. రూ. 3-50.
5. జీవితరహస్యాలు: మీ జాతకమందు మీకు సంబంధించిన మయం చేసుకోవడానికి అనేకవిధ్యాకామంత్రాలు రూ. 3-50
6. యువతీయువకులు: స్త్రీలనుగురించి యువతీయువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహలవిషయాలు రూ. 3-50
7. సంతానము: కామసుఖాలు అనుభవించుటకూడ అవసరం కీడుపడుగర్భం రాకుండా అనుసరించేమార్గాలు. రూ. 3-50.
కీ. శ్రీ. కృష్ణ ఎ.యస్.మూర్తి యం.ఏ. పేరుతో అక్కరబడుచున్నవి. దేశీయ ప్రముఖ కరణాలు, పలురూ. 2, ఆంధ్రపత్రిక ఆఫీసు మిత్రాన్వేషణ వి.పి. పోస్టుద్వారా పంపబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వేలం అమ్మకపు నోటీసు

ప్రస్తుతము పని చేయకుండా ఉంటున్నవి. 30,000 పిలుపుగల ఏలూరు, పుట్‌వేర్ అండ్ టేనింగ్ యూనిట్‌కు చెందిన ఈ క్రింది అయిటములు అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా) ఆవరణలో, తేది 10—3—70 ఉ. 10 గంటలకు బహిరంగ వేలము ద్వారా అమ్మబడును.
(1) మూస్, చెప్పులు.
(2) ముడి పరుకులు.
(3) పర్చిపరు.
(4) పుట్‌వేర్ టేనింగ్ పనిముట్లు.
టెండర్లు పెట్టదలచినవారు, షెడ్యూళ్లు పరతులు మరియు నిబంధనలను, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఏలూరు, వ.గో. జిల్లా వారినుండి పొందవలెను. ముందుగా నిర్ణయించుకొని, వేలము సమయానుకు తనిఖీ చేసుకొనవచ్చును.

డిస్ట్రిక్టు కలెక్టరు.
(ఇండస్ట్రీస్ వింగ్) ఏలూరు.

అనంతపురం మునిసిపాలిటీ - టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకై యీ దిగువ సంతకముదారుచే, రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు తేది 12—3—1970 సా॥ 4 గంటలవరకు అందుకోబడి, అదేదినము సా॥ 4—30 గంటలకు తెరువబడును. టెండరు షరతులు, షెడ్యూళ్లు వగైరా ఆఫీసు మునిసిపల్ ఇంజనీరు వారినుండి తేది 3—3—1970 నుండి 11—3—1970 వరకు పనిదినము లన్నింటిలో పొందవచ్చును.

పని పేరు	పని సుమారు విలువ	టెండరు డిపాజిటు
1	2	3
అనంతపురము బస్‌స్టాండ్‌నందు రోడ్ షెడ్డు నిర్మించుట,	రు. 40,000	రు. 2,000

టెండరు షెడ్యూలు వెల రు. 10. పని పూర్తి కావలసినకాలం 6 నెలలు.

మునిసిపల్ ఆఫీసు అనంతపురము, తేదీ: 18—2—1970
ఏ. మహ్మదావు, మునిసిపల్ శిక్షకురి.

చిత్తూరు మునిసిపాలిటీ, చిత్తూరు

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు తేది 17—3—1970 సా. 4 గంటలవరకు అందుకోవలెను. టెండర్లు అదే దినము సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లు కావలసినవారు యీ ఆఫీసునుండి పని ఒక్కటికి పెట్టు రు. 1/- చెల్లించి, 14—3—1970 తేదిన లేక అంతకు ముందుగా పొందవచ్చును. డిపాజిట్లు రూపాయలు తేది 16—3—1970 సా. 4 గంటలలోగా చెల్లించవలెను.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్లు
చిత్తూరు కార్వేటి నగరం రోడ్డుకు పైకప్పు వేయుట	రు. 14,500	రు. 377—50
చిత్తూరు గ్రీన్స్‌పేట యందలి కజూరు రోడ్డుకు పైకప్పు వేయుట	14,000	359—00

చిత్తూరు తేది 18—2—70
(సం) సి.హెచ్. ఎస్. ఆర్. ఆంజనేయశర్మ మునిసిపల్ శిక్షకురి.

చల్లపల్లి గ్రామ పంచాయతి

వేలం మరియు టెండరు నోటీసు

ROC NO. 72/70 B — Date 16 2 70

కృష్ణాజిల్లాదివితాలూకా, చల్లపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన 1వ అయిటములో తెలుపబడిన వాటిని తి 27—2—70 వ తేదీ వరకు గం. 12—00ల మండి పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే బహిరంగ వేలము చేయబడును. మరియు 2వ అయిటములో తెలుపబడిన వాటిని పన్నులు చేయుటకుగాను 28—2—70 వ తేదీన సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారివల్ల అధికారము పొందబడిన వారిచేగాని సాయంకాలము గం. 2—00 ల వరకు అంగీకరింపబడి అదేరోజు గం. 2—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్టు ముందుగా చెల్లించవిదే పాటలలో పాల్గొనుటకుగాని లేక టెండర్లు దాఖలు చేసుకొనుటకుగాని అర్హులుకారు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1 వ అయిటము

వ. నెం.	పాట వివరములు	చెల్లించవలసిన డిపాజిట్టు
1.	1970—71 సం.నకు వారపు సంతలో ఫీజులు వసూలు చేసుకొనే హక్కు.	రూ. 250/—
2.	1970—71 సం.నకు రోజువారీ కూరగాయల మార్కెట్టులో ఫీజులు వసూలు చేసుకునే హక్కు.	రూ. 75/—
3.	1970—71 సం.నకు రోజువారీ చేపలు, మాంసము మార్కెట్టులో ఫీజులు వసూలు చేసుకునే హక్కు.	రూ. 100/—
4.	1970—71 సం.నకు జంతు వధశాలలో ఫీజులు వసూలు చేసుకునే హక్కు.	రూ. 50/—
5.	1970—71 సం.నకు సంపొస్టు మరియు పాత వార్తా పత్రికలు వేలం (విడివిడిగా).	రూ. 10/—

2 వ అయిటము

వ. నెం.	వస్తువులు చేయవలసిన వివరములు		చెల్లించవలసిన డిపాజిట్టు
1.	యస్. టైపు యినుప కుర్చీలు. (చేతులున్నవి).	3	రూ. 50/—
2.	ఇనుప బీరువాలు సైజు 72″ × 36″ × 18	2	రూ. 50/—
3.	1970—71 సం.నకు రబ్బిషు కార్టుకు ఎడ్డును వస్తువులు చేయుట.		రూ. 10/—

చల్లపల్లి, తేది 16—2—70
(సం) పి. వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



శ్రీ మల్లిపూడి పల్లంరాజు మెమోరియల్ పశువుల అనుపత్రికి దుగ్గుదురులో రాష్ట్ర పంతి రంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఆలస్యమైతే తీవ్ర కల్లోలం

చెన్నారెడి హెచ్చరిక: హైదరాబాద్ కార్పొరేషన్ తెలంగాణా ప్రభుత్వంగా వ్యవహరించే రోజు దూరాన లేదని ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుచేయాలన్న కోర్కెను కేంద్రం నిర్లక్ష్యం చేస్తే ఎవరూ అదుపు చేయలేనంతటి 'బీభత్సాన్ని' తెలంగాణా ప్రజలు సృష్టించగలరని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి నిన్న హెచ్చరించారు.

తెలంగాణా ఆందోళనోద్యమంలో రెండవ దశ నేటినుంచి ప్రారంభం కావున్న సందర్భంగా నిన్నఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయడం, లేదా అందుకు కనీస ప్రత్యామ్నాయంగా జనాభా సేకరణ జరపడం—ఈ చర్యలు మాత్రమే తెలంగాణా ప్రజలను సంతృప్తిపరచగలవని చెప్పారు.

వచ్చే మే నెలాఖరులోగా పైన పేర్కొన్న మార్గాలలో ఏదో ఒక దానిపై నిర్ణయం గైకొనగలరని భావిస్తున్నామనీ, తెలంగాణా ప్రజలు మరొకసారి రక్తపాతానికి లేదా బాధలకు గురి కాకుండా ప్రధానమంత్రి చూడగలరని ఆశిస్తున్నామనీ పరిస్థితులు విషమిస్తే ప్రధానమంత్రి ఒక్కరే అందుకు బాధ్యత వహించవలసివుంటుందని ఆయన హెచ్చరించారు.

ఈ సారి ఆందోళన దీర్ఘకాలికమైనదిగా వుండదని శ్రీ చెన్నారెడ్డి ప్రకటించారు.

నిన్న తిరిగి 20వ తేదీన తెలంగాణా ప్రజలు నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తారని, నగరమేయర్, ఉపమేయర్ తెలంగాణా మృతవీరుల స్మృతి చిహ్నాలకు శంకుస్థాపన చేసేటట్లు ప్రజలు చూడగలరని ఆయన చెప్పారు.

హైదరాబాద్ నగరపాలక సంస్థ (కార్పొరేషన్) తెలంగాణా ప్రభుత్వంగా వ్యవహరించే సమయం ఇంకా ఎంతో దూరంలో లేదని ఆయన ప్రకటించారు.

శాసనసభా భవనం ఆవరణను ఖాళీ చేయవలసిందిగా నగరపాలక సంఘం ప్రభుత్వానికి నోటీసు జారీ చేయగలదనీ శాసనసభా ప్రాంగణం కార్పొరేషన్‌కు చెందినదని ఆయన తెలిపారు.

బీహార్‌లో చక్కెర మిల్లుల స్వాధీనం

ముఖ్యమంత్రి సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: రాష్ట్రంలో చక్కెర పరిశ్రమను స్వాధీనం చేసుకొనే దృష్ట్యా, అందుకు సంబంధించిన వ్యవహారాలను పరిశీలించడానికి బీహార్ ప్రభుత్వంకూడా ఒక సంఘాన్ని నియమించబోతున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ నిన్న ఇక్కడ తెలియ జేశారు.

శ్రీ రాయ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని చక్కెర పరిశ్రమ జాతీయకరణ అనేది కొత్త మంత్రివర్గం కార్యక్రమంలో ఒక అంశమని చెప్పారు. ఈ అంశాన్ని తర్వాత ఎప్పుడో చేబట్టవలసి ఉన్నదని, అయితే యు.పి.లో చక్కెర పరిశ్రమ స్వాధీనానికి చర్యలు తీసుకుంటున్నందున, తమ రెండు రాష్ట్రాలలోని చక్కెర పరిశ్రమల మధ్య సన్నిహిత సంబంధం ఉన్నందువల్ల, తాను పాట్నా వెళ్లిన తర్వాత ఒక సంఘాన్ని నియమించ దలిచానని ఆయన వివరించారు.

హిందీ భాషేతర ప్రజలకు నెహ్రూ హామీల అమలు

చట్టాన్ని సవరించాలని కామరాజ్ విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 23: హిందీ భాషేతర ప్రజలకు ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీలను తుదకు తప్పక అమలుపరచడానికి వీలుగా చట్టాన్ని సవరించాలని కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

కొన్ని సంవత్సరాల క్రితం పార్లమెంటు ఆమోదించిన భాషా బిల్లుకు జతపరచిన తీర్మానం హిందీ భాషేతర ప్రజలపై అసమానమైన భారాన్ని వుంచినదని, ఈ అన్యాయాన్ని తొలగించాలని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

నిన్నఇక్కడ తేనాంపేటకాంగ్రెస్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయబడిన జాతీయ విద్యార్థి తమిళ అభివృద్ధి మండలి సమావేశంలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ పై విధంగాచెప్పారు.

నెహ్రూ హామీలను అమలు పరచడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతూ డి. ఎం. కె. తీర్మానం ప్రతిపాదిస్తే కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా అని డి. ఎం. కె. నాయకులు ప్రశ్నించారని, అలాంటి తీర్మానానికి ఇందిరాగాంధి కాంగ్రెసు మద్దతు ఇస్తుందో లేదో ముందు తెలుసుకోవలసిందిగా తాను డి. ఎం. కె.ను ఎదురుప్రశ్న వేస్తున్నానని అన్నారు.

నెహ్రూ హామీలు అమలు ఒరిగేటట్లు చూడడానికి తాను నిస్వార్థంగా కృషి చేయగలనని శ్రీ కామరాజ్ చెప్పారు.

మనోహరన్ ప్రకటన

తిరుచ్చి, ఫిబ్రవరి 23: తమిళార్థి పేర్పాటు నినాదాన్ని విడిచి పెట్టినప్పటికీ, ఆ నినాదం రలఎత్తడానికి గల కారణాలు ఇంకా మిగిలి వున్నవని, దక్షిణాదివారిపై హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడానికి ముందు ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకొనాలని లోక్‌సభలో డి. ఎం. కె. ఉపనాయకుడు శ్రీ ఎస్. మనోహరన్ నిన్న ఒక ప్రకటనలో హెచ్చరించారు.

—:o:—

హోమియోపతి పరిశోధనకు కేంద్ర సంస్థ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న హోమియోపతి పరిశీలనను సమన్వయం చేయడానికై కేంద్ర పరిశోధనా సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనను భారతీయ మందులు, హోమియోపతి కేంద్ర సంఘం పరిశీలించగలదు.

హోమియోపతి శాస్త్రీయ సలహా మండలి మొదటి సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి శ్రీ వి. ఎస్ మూర్తి ఈ విషయం చెప్పారు.

హోమియోపతి వైద్యానికి ప్రభుత్వం నానాటికీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నది. గ్రామీణ ప్రజానీకానికో ఈ రంగంలో పరిశోధనకు [illegible] లక్షం రూపాయలను కేటాయించారు. గత 10 సంవత్సరాలుగా 8 వరకు పరిశోధన కేంద్రాలకు ప్రభుత్వం సహాయం చేస్తున్నది. అని మంత్రి అన్నారు.

మార్చి నెలాఖరులోగా సాధారణ భీమా వ్యాపారం జాతీయం

కేంద్రం సంకల్పం: దిగుమతి, టోకు వ్యాపారాల స్వాధీనం: పట్టణ ఆస్తిపై గరిష్ఠ పరిమితి విధింపు: సంజీవయ్య వెల్లడి

కలకత్తా, ఫిబ్రవరి 23: బ్యాంకుల జాతీయకరణకు తోడు మరి అయిదు ప్రగతిశీలకమయిన చర్యలను ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా తీసుకోవాలని భారతప్రభుత్వం సంకల్పించింది

గాంధిస్మారక ప్రదర్శన సందర్భంగా కత్తి కాంగ్రెస్ పార్టీవారు నైరుతి కలకత్తాలోని కిడ్డర్ పూర్‌వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఈ విషయాన్ని తెలియజేశారు.

సాధారణభీమాను జాతీయం చేయడం పట్టణ ఆస్తుల పై గరిష్ఠ పరిమితిని విధించడం. దిగుమతి, టోకు వ్యాపారాలను స్వాధీనం చేసుకోవడం, రాజభరణాలను రద్దు చేయడం ప్రభుత్వం తీసుకోదలచిన అయిదులక్ష్యదాయకరమైన చర్యలని ఆయన వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి నియంత వలె వ్యవహరిస్తున్నారన్న ఆరోపణను శ్రీ సంజీవయ్య ఖండిస్తూ, రామరాజ్యాన్నిస్థాపించాలని మహాత్మా గాంధి కనిన కలలను నిజం చేయడంకోసం శ్రీమతి గాంధి వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీ తర్వాత మరి పెక్కు "శీఘ్రమైన చర్యలను తీసుకోదలిచినదని ఆయన తెలిపారు.

ఇంతవరకు సోషలిజం స్థాపనపై చర్చలు, తీర్మానాలు కాగితం పైనే వుండిపోయాయని ఇప్పుడు కొత్త యువ నాయకత్వం వాటిని అమలు జరపగలదని ఆయన ప్రకటించారు.

—:o:—

శ్రీ నిజలింగప్పకు పర్సు బహూకరణ

సిమ్లా, ఫిబ్రవరి 23: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పకు ధరంపూర్ ప్రజలు నిన్న 11 వేల రూపాయల పర్సు బహూకరించారు.

రాష్ట్రాలకు రాష్ట్రీయ స్వపరిపాలన

కరుణానిధి సూచన: కేంద్రంలో 'ఫెడరేషన్' ఏర్పడాలని ప్రతిపాదన

తిరుచ్చి, ఫిబ్రవరి 23: రాష్ట్రాలకు రాష్ట్రీయ స్వపరిపాలన సాధించాలన్న ప్రధాన లక్ష్యంతో తమ పార్టీ భవిష్యత్తులో కృషి చేయగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్నఇక్కడ ప్రకటించారు.

డి. ఎం. కె. జిల్లా పార్టీ రాజకీయ మహాసభ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో 'ఫెడరేషన్' ఏర్పాటు కావాలని, స్వపరిపాలన రాష్ట్రాల ప్రతినిధులు ఈ 'ఫెడరేషన్'లో సభ్యులుగా ఉండాలని చెప్పారు.

రాష్ట్రాలలో అధికార పార్టీ ముఖ్యమంత్రులను ఎన్నుకొనే సందర్భంలో 'ఫెడరేషన్' ప్రతినిధులను కూడా ఎన్నుకోవాలని ఆయన సూచించారు.

తాము చెబుతున్న 'ఫెడరేషన్' వివిధ రాజకీయ పార్టీల మిశ్రమంగా వుండదని, ఈ ఫెడరేషన్‌కు సంబంధించిన ఇతర వివరాలను డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ రూపొందించగలదని శ్రీ కరుణానిధి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో వక్రగతులు: ప్రధాన న్యాయమూర్తి వ్యథ

ఆగ్రా, ఫిబ్రవరి 23: భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నడిచేస్తున్న పద్ధతి పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి దయాతుల్లా బాధను వ్యక్తం చేశారు.

పార్లమెంటరీ పద్ధతి కలుషితం, నిష్ప్రయోజనం కాకుండా రక్షించడానికై సరి అయిన ప్రతినిధులనే ఎన్నుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

సెయింట్ జాన్ కళాశాల 18వ స్థాపక వేడుకలలో ఆయన ప్రసంగిస్తూ మన దేశంలోని వివిధ ప్రాంతాలలో స్వార్థానికై ప్రతినిధులు పార్టీలు మార్చుటం కనిపిస్తున్నదని విమర్శించారు.

మంత్రివర్గాలు స్వల్పకాలం పదవులలో ఉండటం వలన ప్రజలకు మేలు కలుగదని ఆయన చెబుతూ, సిద్ధాంతాలలో ప్రమేయం లేకుండా అనేకమంది పార్టీలు మార్చుటం మానుకుంటే తమకు బాధ కలుగుతున్నదని శ్రీ హిదయతుల్లా పేర్కొన్నారు.

గన్ పార్క్, క్లాక్ టవర్ ప్రాంతాలకు పోలీసు రక్షణ

ప్రభుత్వ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23: హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ శాసన సభా భవనం ఎదుట గల గన్‌పార్క్‌లోను, సికింద్రాబాద్‌లో గడియార స్తంభం వద్ద ఉద్యానంలోను, కొన్ని స్మారక చిహ్నాలు వెలకొట్టి సమీత్తం కొందరు సమావేశం కాగలరనే సమాచారం అందటం వలన ఆ ప్రదేశాలలో ఎట్టి అల్లరిఅయినా జరక్కుండా నివారించేందుకు హైదరాబాద్ నగర పోలీసు చట్టంలోని సెక్షను 23 (1) క్రింద హైదరాబాద్ పోలీసు కమిషనర్, పైన పేర్కొన్న హైదరాబాద్‌లోని గన్ పార్క్సును,సికింద్రాబాద్‌లోని గడియార స్తంభం ఉద్యానాన్ని ఆక్రమించి ఎవర్నీ రానీయకుండా చూచుటకు నిన్న 6 గంటల నుంచి ఒక వారం రోజుల పాటు తమ అదీనంలో వుంచుకొనగలరని, నిన్న సాయంకాలం ప్రభుత్వం జారీచేసిన ఒక ప్రకటనలో తెలియ చేయబడింది.

పోలీసు తరలింపు

గన్‌పార్క్, క్లాక్‌టవర్ ప్రాంతాలకు నిన్నరాత్రి పోలీసు దళాలను తరలించారు. ఇప్పుడు ఆ రెండు ప్రదేశాలు పోలీసుల అదీనంలో ఉన్నాయి. రెండు ప్రాంతాలను రక్షిత ప్రాంతాలుగా ప్రకటించారు.

—:o:—

పటాస్కర్ భౌతిక కార్యానికి అంత్యక్రియలు

పూనా, ఫిబ్రవరి 23: పూనా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్. వి. పటాస్కర్ భౌతిక కార్యానికి నిన్న మధ్యాహ్నం ఇక్కడ ఒంకారేశ్వర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి.

మహారాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. డి. చౌధురి ప్రభృతులు అంత్యక్రియలకు హాజరయ్యారు. డాక్టర్ పటాస్కర్ అల్లుడు శ్రీ కె. ఎస్. పురోహిత్ అంత్యక్రియలను నిర్వహించారు.

ఆయుర్వేద అకాడమి 7వ ద్వైవార్షిక మహాసభ

డా॥ ఎన్. వెంకటరాఘవన్‌కు కేప్టెన్ జి. శ్రీనివాసమూర్తి స్మారక పతకం

విజయవాడ, ఫిబ్రవరి 23: ఆయుర్వేద అకాడమీ ఆంధ్రప్రదేశ్ 7వ ద్వైవార్షిక మహాసభ సందర్భంలో మద్రాసులోని డా. అనంట లక్ష్మీపతి పరిశోధనా సంస్థ తరపున ఆహార విధుల పర్యవేక్షణ అనే శీర్షిక పై వ్యాసం సమర్పించిన డా. ఎన్. వెంకటరాఘవన్‌కు కేప్టెన్ జి. శ్రీనివాసమూర్తి స్మారక స్వర్ణ పతకాన్ని బహూకరించారు.

ఈ స్వర్ణపతకాన్ని బహూకరిస్తూ దేశీయ వైద్య డైరెక్టరు శ్రీ బి. శివచంద్రతర్కు చేసిన ప్రసంగంలో ఆయుర్వేదాన్ని మరల ప్రాచీన గౌరవ ఉన్నత స్థానంలో అధిష్ఠించ చేయాలన్నారు. ఆయుర్వేదము ఒక శాస్త్రీయ జీవితవిధానం అన్నారు. అది ఒక శాస్త్రమే కాక గొప్ప కళ అని కూడా శ్రీ శివచంద్ర పేర్కొన్నారు.

డా. వెంకటరాఘవన్ ప్రసంగిస్తూ తమిళ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలోని 1500 మందిని మద్రాసు నగరంలో 400 మందిని కలిసి వారి ఆరోగ్య విషయం పాటితో చర్చించిన మీదట ఆ ఫలితాలను యీ వ్యాసములో పొందుపర్చటం జరిగిందన్నారు.

శ్రీ చల్లా మబ్బరాయ శాస్త్రి కాప్టన్ జి. శ్రీనివాసమూర్తి జీవిత సంగ్రహాన్ని వివరించారు.

డా. మోచర్ల అనంతపద్మనాభరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి డా. వి. సత్యనారాయణశాస్త్రి వివేదిక సమర్పించారు. డా. సంబూరి హనుమంతరావు ఆయుర్వేద అకాడమీ కృషి వివరించారు.

డా. డి. రాధాకృష్ణమూర్తి సందర్భ సమర్పణ చేశారు.

ఈ మహాసభకు విచ్చేసిన ప్రతినిధులందరికి శ్రీ రామమోహన్ ఆయుర్వేద ధర్మవైద్యశాల సంఘం వారు తేనీటిందు చేశారు.

—:o:—

ప్రధానితో చరణ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేటి సాయంకాలం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోమాట్లాడినారు.

కొద్దిరోజుల క్రితం కొత్తమంత్రివర్గం ఏర్పాటైన దరిమిలా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి గురించి ప్రధానికి ఆయన వివరించినట్లు తెలుస్తున్నది.

ఉత్కళ కాంగ్రెస్ రెండుగా చీలిక

కొత్తకాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతూ పి.సి.సి. తీర్మానించిన తదుపరి పరిణామం

కటక్, ఫిబ్రవరి 23: ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ నిన్న లాంఛనపూర్వకంగా రెండు సంస్థలుగా విడిపోయింది.

పార్టీలో జాతీయ స్థాయిలో చీలికలు వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా నిన్న సమావేశమైన ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో శ్రీ జగ్జీవన్‌రామ్ నాయకత్వాన గల కొత్త కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తూ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం ఈ చీలిక సంభవించింది.

తీర్మానాన్ని అత్యధిక మెజారిటీతో ఆమోదించడం జరిగిందని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నీలమణి రవుత్రాయ్ సర్వసభ్య సమావేశానంతరం విలేకరులతో చెప్పారు.

నిన్న సమావేశంలో ఈ తీర్మానాన్ని శ్రీ బిజూ పట్నాయక్ ప్రతిపాదించగా శ్రీ ప్రతాప చంద్ర మహాంతి బలపరిచారు. 150 మంది పి. సి. సి. సభ్యులు హాజరయినారు. చేతులెత్తడం ద్వారా ఓటింగ్ తీసుకొన్నారు. ఎనిమిది మంది వ్యతిరేకంగా ఓటు చేశారు.

తీర్మానం ఆమోదించి వెంటనే శ్రీ నిజలింగప్పవర్గంవారు శ్రీ నీలమణిరవుత్రాయ్ నాయకత్వాన గల యు. సి. సి. సి. నుంచి విడిపోతున్నట్లు ప్రకటించారు.

వ్యతిరేకంగా ఓటు చేసినవారిలో పి. సి. సి. మాజీఅధ్యక్షుడు శ్రీ విజయ్‌కుమార్ పాణి, మాజీ ఉపమంత్రి శ్రీమతి సరస్వతీ ప్రధాన్ వ్యక్తులు వున్నారు.

నిజలింగప్పవర్గం వారు నిన్న రాత్రితో, తమ సమావేశాన్ని కార్యనిర్వాహకులను ఎన్నుకొంటారని శ్రీ పాణి చెప్పారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించడానికి రాష్ట్రపతి వస్తున్న దృశ్యం.

గౌహతి, ఫిబ్రవరి 23: అస్సాంలో 71 మంది ఎమ్. ఎల్. ఎ. లలోను 69 మంది ఇందిరాగాంధి కాంగ్రెస్ సభ్యులు ప్రకటిస్తూ సంతకాలు చేశారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు.

రాష్ట్రసమగ్రతకు భంగం ఉండదు

బొంబాయిలో బ్రహ్మానందరెడ్డి వివరణ: ఆంధ్ర సంఘానికి రు. 25 వేలు గ్రాంటు

బొంబాయి, ఫిబ్రవరి 23: ఆంధ్ర ప్రజల సమగ్ర రాష్ట్రంగానే ఉంటుందని, ప్రభుత్వం తలపెట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికంతకు సంబంధించే ఉంటాయని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి స్వర్ణోత్సవాలను విస్తృతంగా ప్రారంభిస్తూ చెప్పారు.

రాష్ట్రం విభజించబడితే అభివృద్ధి కార్యక్రమాలకు గడ్డు రోజులు వస్తాయని విభజనపై సోగలవని ముఖ్యమంత్రి అన్నారు. ప్రత్యేక తెలంగాణాకై ఆరుగురున్న ఆందోళనను దృష్టిలో పెట్టుకొని బహుశ ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పి ఉంటారు.

విద్యాభివృద్ధికి మహారాష్ట్ర ప్రభుత్వం కృషిని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశంసిస్తూ ఆంధ్ర సొసైటికి రాష్ట్ర ప్రభుత్వము బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ చేసిన సహాయానికి హర్షం తెలిపారు.

సొసైటికి తాత్కాలికంగా ముఖ్యమంత్రి రు. 25 వేలు గ్రాంటును ప్రకటిస్తూ సొసైటి కార్యదర్శిని 25 లక్షలు కోరిన రెండుపుర లక్షల మాత్రమే ఇవ్వగల్గిన తమ ప్రభుత్వం పరిశీలించగలదని హామీ ఇచ్చారు.

ఈ సభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అధ్యక్షత వహిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంపై ఇటీవల జారీచేసిన శ్వేతపత్రాన్ని ప్రస్తుతించి. విద్యా సంస్థలు పెట్టే పెట్టుబడి దేశభవిష్యత్తుకు ఉత్తమ పెట్టుబడి అని అందువల్ల ఈ సంస్థలకు ప్రభుత్వ సహాయం చేస్తుందని తెలిపారు

ఆంధ్ర మహిళా సభకు సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: విద్యా, సాంఘికసేవరంగాలలో ఆంధ్రమహిళాసభ ఏ అంతర్జాతీయ సంస్థలకు సంబంధించి పనిచేస్తే, మహిళాసభ నుండి సమాధానాలు ఇవ్వడానికి కారణం యీ సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి దుర్గాభాయ్‌దేశముఖ్ నిర్వహించబడియేనని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి చెప్పారు.

విద్యానగర్‌లోని ఆంధ్రమహిళాసభ 11వ వార్షికోత్సవ సభలో శ్రీరామమూర్తి ప్రధాన అతిథిగా పాల్గొంటూ, సమాజంలో వెనుకబడిన తరగతులకు, స్త్రీలు, పిల్లలు, అంగవైకల్యం గలవారికి పునరావాసకల్పన చేసే మహిళ సభ పథకాలకు ప్రభుత్వ సహాయంపై హామీ ఇచ్చారు.

శ్రీమతిదేశముఖ్ స్వాగతం చెప్పుతూ, 33 ఏళ్ళక్రితం మద్రాసులో తాము ఆంధ్రమహిళా సభను నెలకొల్పామన్నారు.

డాక్టర్ సి. డి. దేశముఖ్ సభకు అధ్యక్షత వహిస్తూ, సభ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

కేర్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు అందజేసే పాలసరఫరా కార్యక్రమాన్ని శ్రీరామమూర్తి ప్రారంభించారు.

వివిధ పోటీలలో విజేతలకు శ్రీ రామమూర్తి బహుమతులు యిచ్చారు. హెచ్మీ స్ట్రేస్ శ్రీమతి సుగుణమణి వేదిక సమర్పించారు.

మైదర్గడ పోలీసు కాల్పులు

మెజస్టీరియల్ దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: సికింద్రాబాద్ పైలట్‌గడ్డవద్ద కాపలా కాస్తున్న పోలీసు బలగం పై దాడి చేసి రైఫిళ్ళు స్వాధీనం చేసుకోవడానికి యత్నించిన గుంపును చెదరగొట్టడానికి 1939 జూన్‌అయిదు తేదీన పోలీసులు కాల్పులు జరుపవలసివచ్చిందని హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్కొన్నారని హైదరాబాద్ పబ్లిక్ విభాగం ఆర్. డి. ఎ. ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫలితంగా ఒకరికి గాయాలయినాయి. కాల్పులకు సంబంధించి మేజిస్టీరియల్ దర్యాప్తు జరుగుతుంది.

హైదరాబాద్ పబ్లిక్ కళాశాలకు ఎదురుగా మసాల్‌టాంకువద్ద గల హైదరాబాద్ పబ్లిసిటీభాగం ఆర్. డి. ఎ., ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు కార్యాలయం వద్ద ఏప్రిల్ 20, 21 తేదీలలో విచారణ జరుగుతుంది. ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు సాగుతుంది.

పోలీసు కాల్పుల దర్యాప్తులో ఆసక్తిగల వారు ఆ రోజులలో అక్కడకు హాజరయి వారికి విన్నవించవచ్చు.

2 మహారాష్ట్రలుగా రాష్ట్రం విభజన

ప్రభుత్వ ప్రకటన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తు రెండు ఆహార మండలాలుగా విభజించినట్లు వ్యాపారస్తులకు, మిల్లర్లకు, ప్రజలకు ప్రభుత్వం తెలియజేసింది. పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలు ఒక మండలంగాను, రాష్ట్రంలో మిగిలిన జిల్లాలన్నీ రెండవ మండలంగాను ఉంటాయి. ఒక మండలంలోని జిల్లాల మధ్య ధాన్యం, బియ్యం రవాణాపై నిర్బంధాలు ఏమీ లేవు. మొదటి మండలంలోని మిల్లర్లు, వ్యాపారులు తమ రోలు వెల్లించి తరువాత తాము చెప్పిన చోటో మరి మేరకు బియ్యాన్ని తమ మండలం దాటి ఎగుమతి చేయడానికి పర్మిట్లు పొందవచ్చు. అయితే యీ బియ్యాన్నిగాని రాష్ట్రం దాటి ఎగుమతి చేసే వీలులేదు.

శ్రీ మొరార్జీ దేశాయ్ ఆచార్య తులసీకి గోపామహల్ స్టేడియం దగ్గర నీడ్కోలు ఇస్తున్న సందర్భానికి ముందు వారితో ముచ్చటిస్తున్న దృశ్యం

రు. 15 కోట్ల లోటుతో మైసూరు ప్రభుత్వ బడ్జెటు

అమ్మకం పన్ను సవరణ ద్వారా ఆదాయం పెంచుటకు సంకల్పం

బెంగుళూరు, ఫిబ్రవరి 23:

మైసూరు అసెంబ్లీలో 1970-71 సంవత్సరానికి సమర్పించబడిన రాష్ట్రప్రభుత్వ బడ్జెట్‌లో రు. 15.48 కోట్లు రెవిన్యూ ఖాతాలో లోటు చూపించబడింది

ఆదాయం రు. 223.47 కోట్లు, వ్యయం రు. 248.95 కోట్లుగాను బడ్జెట్‌లో అంచనా వేయబడింది. సంవత్సరానికి మొత్తంమీద లోటు రు. 11.16 కోట్లు వుంటుందని భావించబడింది.

ప్రస్తుత అమ్మకంపన్ను చట్టం సవరణకు ఒక బిల్లు ప్రవేశపెట్టబడుతుందనీ, దాని వలన సంవత్సరానికి రు. 1.5 కోట్ల నుంచి రు. 2 కోట్లవరకు ఆదాయం ఎక్కువగా రాగలదనీ, బడ్జెటును సమర్పించిన రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి వినియోగంపై వివిధ తరగతులకు సంబంధించి 50 శాతం పెంచ సంకల్పించారు. ఇందువలన సంవత్సరానికి రు. 15 కోట్లు ఆదాయం రాగలదని భావించబడింది.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి వ్యయాన్ని భరించటానికి నీలగిరి, మైసూర్ కార్పొరేషన్ తదితర మునిసిపాలిటీ ప్రాంతాలలో అస్తి పన్నుపై 50 శాతం సర్చార్జి విధించేందుకు ఉద్దేశించిన బిల్లు ఒకటి శాసనసభలో ప్రవేశపెట్టాలని సంకల్పించారు. దీనివలన రు. 2 కోట్లు ఆదాయం వస్తుందని భావించబడింది. భాషాప్రాంతాలపై ప్రభుత్వం విధించే పన్ను రద్దుచేయాలని సంకల్పించటంజరిగింది.

ప్రభుత్వం సవరించిన రూపంలో భూతలంగం కమిటీ సిఫార్సుల ప్రాతిపదికపై అమ్మకం పన్ను సవరణ బిల్లు తయారుచేయబడుతోంది.

పన్ను రేట్లను హేతుబద్ధం చేయటం జరుగుతుందనీ, 16నుంచి 8కి స్లాబ్ సంఖ్యను తగ్గించగలమనీ ఆర్థికమంత్రి తెలిపారు.

రేటిలో ముఖ్యమైనవి: (ఎ) విలాస వస్తువులపై పన్నురేటును 11 శాతం నుంచి 12 శాతానికి పెంచడం.

(బి) మోటారు స్పిరిట్‌లను అమ్మకంపన్ను చట్టం పరిధిక్రిందకు తెచ్చి 12 శాతం (వెలను బట్టి) పన్ను విధించటం.

(సి) పన్నుల రేట్లలో భిన్నసంఖ్యను తొలగించి, అందుకు తగినవిధంగా సర్దుబాటు చేయటం

(డి) రు 10 వేలు అంతకువిమించిన వార్షిక వరకల టర్నోవర్లను రిజిస్టర్‌లో నమోదు చేసి రిజిస్ట్రేషన్ రుసుమును రు. 25 లకు పెంచటం.

త్రి సరసరాజు భౌతిక కాయానికి అంత్యక్రియలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: మాజీ అడ్వకేట్‌జనరల్ శ్రీ డి. నరసరాజు భౌతికకాయానికి నేటి సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. కుమరయ్య, న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎబ్బోటి, న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య అనేకమంది న్యాయవాదులు, మిత్రులు ఈ అంత్యక్రియలకు హాజరయ్యారు.

ఈ వేళ ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు ఇంకా అనేకమంది మిత్రులు శ్రీ నరసరాజు ఇంటికి వెళ్ళి తమసంతాపాన్ని, సానుభూతిని ప్రకటించారు.

పటాస్కర్ వ్యతికి గవర్నర్ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 23: శ్రీ పటాస్కర్ మరణానికి సంతాపం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ పూనా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు సందేశం పంపారు. ఆయన మరణంవల్ల దేశం మంచి సమర్థుడైన పరిపాలకుని, ఒక మంచి న్యాయవాదిని, మహాత్మా దేశభక్తుని కోల్పోయిందని గవర్నర్ పేర్కొన్నారు. ఆయనకు అప్పగించిన బాధ్యతలన్నిటినీ ఎంతో సమర్థవంతంగా, చిత్తశుద్ధిగాను నిర్వహించారనీ, ఆయనమరణం దేశానికి ముఖ్యంగా మహారాష్ట్రకు నష్టమనీ తెలిపారు.

ఉన్నతాధికార సంఘానికి ఫిర్యాదులు

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ప్రభుత్వోద్యోగులు తమ ఇబ్బందులను గురించి ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘానికి తెలియజేయడానికి ఉద్యోగులు తమ పై అధికారులకు తమ విషయములను తెలియజేసే గడువును ఫిబ్రవరి 20 నుంచి మార్చి 15 వ తేదివరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

పారీ ప్రమాదంలో ఐదుగురి మృతి

మరి ఐదుగురికి గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఆసంతపురంజిల్లా వెంకటాపురి, సమీపంలో జరిగిన లారీ ప్రమాదంలో అయిదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరి అయిదుగురు గాయపడ్డారు చోళపస్తాలు ప్రయాణికులతోను వస్తున్న లారీ రోడ్డు పక్క గోతిలో పడిన సందర్భంలో పై ప్రమాదం జరిగిందని పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరినవార్త వరకనించి తెలుస్తున్నది.

లారీ డ్రైవరు కీలేరు పరారీలో వున్నారు.

హిందీ పరీక్ష

(1 వ పేజీ తరువాయి)

తును తాము కోరగలమని ఆయన అన్నారు.

'రాష్ట్రంకు యితోధిక స్వయం నిర్ణయాధికారం కేంద్రంలో మిశ్రమ సంఘటన అన్న డి ఎం కె. కొత్త నినాదాన్ని వివరిస్తూ, కేంద్రంలో మిశ్రమ సంఘటన అంటే మిశ్రమ మంత్రివర్గం కాదు, నడపించబడిన ఎన్నికల అని శ్రీ కరుణానిధి తెలియ జేశారు

రాష్ట్రాలకు యితోధిక స్వయం నిర్ణయాధికారం కేంద్ర వ్యవస్థలో యితోధిక ప్రాతినిధ్యం వుండాలని అందరూ ఆంగీకరిస్తూన్నారని అయితే ఆ వ్యవస్థ ఎలా వుండాలి, అసలు పార్లమెంట్ అనేది ఉండాలా అక్కర్లేదా అన్న విషయాన్ని తర్వాత నిర్ణయించబడుతుందని, ఆయన వివరించారు.

రాష్ట్రాలకు యితోధిక స్వయం నిర్ణయాధికారం వుండాలన్న వాదాన్ని, కాంగ్రెసేతర రాష్ట్రాలవలె, కాంగ్రెస్ రాష్ట్రాలు ప్రజలు కూడా బలపరుస్తారని ఆశిస్తున్నామని తమిళనాడు ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రాలకు యితోధిక స్వయం నిర్ణయాధికారం వుండాలని, సవరించబడిన సమాన్య ప్రాతిపదికన కేంద్ర వ్యవస్థ ఉండాలని డి. ఎం. కె. తన 1967 ఎన్నికల ప్రణాళికలోను, కీర్తిశేషులు అన్నాదురై తమ రచనలోను గట్టిగా చెప్పడం జరిగిందని శ్రీ కరుణానిధి వివరించారు.

"దరిద్రత్వానికి పాల్పడకుండా దారిద్ర్యాన్ని నిర్మూలించాలంటే ఆర్థిక పరిస్థితి మరింత మెరుగవ్వాలన్న ప్రస్తావిస్తూ, కొన్ని రాష్ట్రాలలో, కాంగ్రెస్ పాలనలో ఉన్న వాటిలో జరిగిన దరిద్రస్య నూర్గాల ద్వారానే దారిద్ర్య నిర్మూలన సాధ్యమన్న అభిప్రాయం వ్యక్తం చేయబడుతున్నదని, డి. ఎం. కె. శాఖ అభిప్రాయాన్ని బలపర్చుతుందని ఆయన అన్నారు.

కేంద్ర సిబ్బందికి తాత్కాలిక సహాయం

లోకసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

జీవనవ్యయం పెరుగుదల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వెంటనే తాత్కాలిక సహాయం అందజేయాలని ప్రభుత్వరంగ సంస్థల సిబ్బందికి సేవలు లోకసభలో గట్టిగా కోరారు.

తాత్కాలిక సహాయం సమస్య త్వరలో పరిశీలించవలసిన వేతన నిర్ణాయక సంఘం పరిశీలనాంశాలలో ఒకటని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పి. సి. సేథి చెప్పారు.

ఈ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులను అమల్లోకి తెచ్చేందుకు ఆమోదించాలని శ్రీ రాజారామ్ మోహన్ సూచనను మంత్రి వ్యతిరేకించారు కాని అది జాగ్రత్తగా పరిశీలించబడగలదని మాత్రం తెలిపారు.

తాత్కాలిక సహాయం నేత చెల్లించాలన్న విషయం నిర్ణయించేది వేతన నిర్ణాయక సంఘమని శ్రీ ఎం.ఎల్. సోలంకి శ్రీ సేథి చెప్పారు.

మూల వేతనంతో కరువుభత్యం విలీనం వల్ల చాలామంది ఉద్యోగులకు నష్టం కలిగింది అని శ్రీ సోలంకి అన్నారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా మాట్లాడుతూ 1957లో రైల్వేస్ట్రైక్ సమయంలో నిర్ణయించిన విధంగా అవసర ప్రాతిపదికపై కనీస వేతనం నిర్ణయిస్తూ వేతన వ్యవస్థను సవరించవలసిందిగా వేతన నిర్ణాయక సంఘాన్ని ప్రభుత్వం ఆదేశిస్తుందా అని ప్రశ్నించారు.

ఈ విషయం సంఘం పరిశీలనాంశాలలో ఒకటి కాగలదని శ్రీ సేథి అన్నారు.

కేంద్రపాలిత ప్రాంతాల సిబ్బందికిమాదా ఈ సంఘం సిఫార్సులు వర్తించజేయబడతాయని శ్రీ పి.ఎన్. హక్సర్ శ్రీ సేథి హామీ ఇచ్చారు.

వ్యవసాయరంగానికి హెచ్చుగా బుణాలు

జాతీయ బ్యాంకులద్వారా ఇవ్వాలని కిసాన్ సభ విజ్ఞప్తి

సిరిసిల్ల, ఫిబ్రవరి 23: జాతీయం చేయబడిన బ్యాంకులు యిచ్చే బుణాలతో మూడవ వంతు సొమ్మును వ్యవసాయ రంగానికి కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ తీర్మానించింది. అందువల్ల బుణదాతలు, భూస్వాములు బారినుంచి చిన్న రైతులకు విముక్తి కలుగచేయవచ్చునని తీర్మానంలో పేర్కొన్నారు.

సభ కార్యవర్గాలను అధికార పార్టీకి సాంతప్రయోజనాలను పొందడానికి వినియోగించుకొంటున్నదనీ, పేద రైతులు తమ వ్యవసాయ సమస్యలకు తగిన బుణాలను పొందేటట్లుగా ప్రజాస్వామ్య పద్ధతులపై యీ సంస్థలను పునర్నిర్మించాలనీ మహాతీర్మానంలో కోరారు.

జాతీయం చేసిన బ్యాంకుల శాఖలను గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా నెలకొల్పి దీర్ఘకాలస్వల్పకాలిక బుణాలను పెద్దయెత్తున ఇవ్వాలని ఇంకో తీర్మానంలో కోరారు. గిరిజన ప్రాంతాలలోని అక్రమిత భూములను సరిచేయించి, ఆభూములనుగిరిజనులకు పంచాలని కూడా కోరారు.

పోచంపాడు ప్రాజెక్టుపై ఆందోళన

తినాసు సభ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

సిరిసిల్ల, ఫిబ్రవరి 23: పోచంపాడు ప్రాజెక్టును భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుగా చేపట్టవలసిందిగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు ఆ ప్రాజెక్టు మూలంగా లాభం పొందే ఆరు తెలంగాణా జిల్లాలలో ఆందోళన ప్రారంభించాలని ఆంధ్ర దేశ్ కిసాన్ సభ నిర్ణయించింది.

కరీంనగర్‌జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందే విధంగా ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యము తగ్గించడాన్ని కిసాన్‌సభ నిరసించింది. కరీంనగర్, వెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలలో 1 లక్షల ఎకరాలకు నీటిని సరఫరా చేయడానికి మొదట ప్రాజెక్టు ఉద్దేశించబడింది. ఇప్పుడు పథకాన్ని సవరించడం తెలంగాణా ప్రజలకు ఆశాభంగాన్ని కల్గించినట్లు సభ పేర్కొన్నది.

ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతమయిన తెలంగాణా అభివృద్ధినట్లు ప్రభుత్వానికి జంగాశ్రద్ధ వుంటే పోచంపాడును భారీ ప్రాజెక్టుగా చేబట్టాలని సభ కోరింది.

ఈ కోర్కెసాధనకోసం ఆరుజిల్లాలలో పెద్ద ఎత్తున పోరాటం జరపడం కోసం రైతాంగాన్ని సమీకరించాలని సభ తీర్మానించింది. ఈ ఏడాది ప్రాజెక్టుకు కేటాయించే మొత్తాన్ని ఆరు కోట్ల రూపాయలనుంచి పదికోట్ల రూపాయలకు పెంచాలని సభ కోరింది.

కార్పొరేషన్‌లోని ఆంధ్ర ఉద్యోగులబదిలీ

ఉద్యోగుల సంఘం అధ్యక్షుని హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 23: హైదరాబాద్‌మున్సిపల్ కార్పొరేషన్ చట్టం నుంచి ఏ పెన్షన్లు మినహాయించాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా తీసుకున్నందుకుగాను, స్థానిక సంఘం అధ్యక్షుడని, కార్పొరేషన్ సభ్యులను టి ఎం. పి. పాలి. ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ గిరిరాజ మధుసూదన్ అభినందించారు. ఇందువల్ల స్థానిక పరిపాలనా శాఖకు చెందిన 200 మందికిపైగా ఉద్యోగులు కార్పొరేషన్ నుంచి వెళ్ళిపోగలరనీ అంతేగాక కార్పొరేషన్ ఉద్యోగుల ప్రమోషన్‌కు అవకాశాలు కల్గినాయనీ ఆయన పేర్కొన్నారు. ఈ సిద్ధాంతాలను మినహాయించడానికి ప్రభుత్వం వెంటనే అంగీకరించగలదని ఆశిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

పెట్రోలు వస్తాలపై ధరల పెంపుల

కేంద్రానికి మిల్లుల సంఘ విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 23: ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్న దృష్ట్యా కంట్రోల్ వస్త్రాలపై ధరలను పెంచవలసిందిగా పత్తి మిల్లుల సంఘ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

1967లో ధరలు నిర్ణయించిన తరువాత పత్తి ధర 44 శాతం పెరిగిందని కేంద్రానికి సమర్పించిన ఒక నివేదికలో సమాఖ్య స్పష్టం చేసింది. విద్యుత్, బొగ్గు, మొదలైనవాటిపై ఖర్చులు పెరుగుతున్న దృష్ట్యా గూడా వస్త్రాల ధరలు పెంచాలని సమాఖ్య కోరింది.

1968 లో మంజూరు చేసిన 3 శాతం ధరల పెంపుదల దృష్ట్యా ఫ్లుడుకంట్రోలు వస్త్రాల ధరలను 20 లేక 30 శాతం పెంచాలని వారు కోరారు.

అల్లర్లు జరిగితే సైన్యాన్ని పిలువరాదు

జనరల్ మేనక్‌షా స్పష్టీకరణ

బులంద్‌షార్, ఫిబ్రవరి 23: దేశంలో అల్లర్లు జరిగినప్పుడు వాటిని అణచివేయటానికి సైన్యాన్ని పిలవటం సమర్థనీయం కాదని భారత సైన్యానికి ప్రధానాధిపతి జనరల్ మేనక్‌షా యిచ్చట స్పష్టం చేశారు. అల్లరులను అణచివేసే బాధ్యత పోలీసు శాఖదేనని ఆయన పేర్కొన్నారు.

గత గురువారం జనరల్ మేనక్‌షా విలేకరులతో సంభాషిస్తూ, ప్రభుత్వ నిర్వహణలో తమకు ఎట్టి సంబంధం లేదనీ, విదేశీయ దురాక్రమణనుండి దేశాన్ని రక్షించటమే సైన్యం బాధ్యత అని స్పష్టం చేశారు.

ఇతర దేశాలలో రాజకీయ అస్థిరత్వం నిర్వచినప్పుడు, అల్లర్లు జరిగినప్పుడు అక్కడ సైనిక ప్రధానాధిపతులు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు గదా అని ఒక విలేఖరి అడుగగా, భారత రాజ్యాంగంలో సైన్యాధిపతి ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవలసిన సూత్రం లేదని ఆయన సమాధానం చెప్పారు

నిరోధ్

కుటుంబ నియంత్రణను సులభం చేస్తుంది

నిరోధ్ పురుషుల గర్భనిరోధానికి వుపయోగించే రబ్బరు తొడుగు. ప్రపంచమంతటా పురుషులు దీనిని వాడుతున్నారు. నేత్ర పద్ధతుగా ఇప్పుడిది లభిస్తున్నది. మీరు కుటుంబ నియంత్రణ అనుసరించటానికి నిరోధ్ సులభమైన పద్ధతి. నిరోధ్‌ను వాడటం మూలంగా గర్భధారణ జరుగదు. కాబట్టి మీకుటుంబాన్ని పరిమితం చేసుకోగలరు. నిరోధ్ ఆరోగ్యానికి హానికరం కాదు. నిరోధ్ శ్రేష్ఠమైన రబ్బరుతో తయారు చేయబడింది. 15 పైసలకు 3 లభిస్తాయి. ప్రభుత్వ సప్లయిదీపాలు దీని దక్కువ. కిరాణా కొట్లు, గ్రోసరీలు, కెమిస్టులు, మందుల షాపులు, జెనరల్ మర్చెంట్సు సిగరెట్ల కొట్లు మొదలగు చోట్ల నిరోధ్‌ను అమ్ముతున్నారు. పురుషులారా! ఇప్పుడు నిరోధ్‌ను వాడే శక్తి మీ చేతుల్లో వుంది. నిరోధ్ వాడండి.

ఆంధ్ర 69/494

ఆకాశవాణి

తెలుగులో వార్తలు 7: ఉ. 00 మ. 1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు : ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6 00 రా. 9.00 10.30

బుధవారం, ఫిబ్రవరి 25

హైదరాబాదు—ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 బుర్రి లక్ష్మీనాయుడు 7.45 సంకీర్తనం 8.30 వీణ.

మ. 11.45 పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 సంగీత సమాజం 1.40 చిత్రసీమ.

సా. 5.55 ప్రసార వివరాలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 తన్ను దుర్భరాలు— నాటిక 8.15 వీణ 8.45 పుస్తక పరిచయము 9.15 వదుకున్న చరిత్ర 10.00 ఆంధ్రలో మహిళలు 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీటర్లు

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుప్రభాతగీత 7.00 భక్తిరంజని.

మ. 2.00 చిత్రమాలిక 2.20 విజయ విద్యాంసుడు 2.50 నిజాలు విద్యాంసుడు.

రా. 8.30 సుగమసంగీత 9.00 చిత్రజడి 10.00 తన్వార్ హాన్సుర్ ఖాన్ 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూర్యనమస్కారం 7.15 హైదరాబాద్ వార్త 8.30 హైదరాబాద్ వార్త

మ. 11.45 పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 సంగీత సమాజం 1.40 వీణ పాటలు.

సా. 5.30 టి. రామానుజమణి 6.15 వాద్య బృందం 6.25 వ్యవసాయదారులకు 6.30 తాయిత గేయాలు 6.45 వెలుగు బాట 7.15 పాటలు 7.45 నాటిక 8.15 చిత్రతరంగిణి 9.15 లయ విన్యాసం 10.00 హైదరాబాద్ వార్త 10.35 జనగణమన.

మద్రాసు—

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత మృదంగం 7.30 సామాన్య 8.15 జానపదగానం 8.45 చిత్రగానం 9.15 పరమాణువు 9.45 వాద్య సంగీతం 10.00 ఎ. రామకృష్ణన్ 10.30 సంగీతం.

మ. 12.00 జానపదగానం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.00 నాటిక 9.30 నాటకోత్సవం 10.00 చిత్రగానం 11.00 జనగణమన.



హైదరాబాదులో ఇటీవల జరిగిన శ్రీ మొరార్జీ ప్రసంగిస్తున్న దృశ్యం



® "Registered User — Kirloskar Oil Engines Ltd., Poona-3"

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. మాఘ బ : తదియ మంగళవారం

1970 సం. ఫిబ్రవరి 24 మంగళవారం మంగ: తదియ, సా. 7.33, పాస్త: తె. 5.39, వర్జ్యం: సా. 12.49 మొదలు 2.33 వరకు.

1970 సం. ఫిబ్రవరి 25 బుధవారం బుధ: చవితి: రా. 8.39, చిత్త: పూర్తి, వర్జ్యం: సా. 2.07 మొదలు 3.49 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరుజేయని యొనరించిన నరవర యిప్రియము తన మనంబునవగు దా వొరులకు నది సేయకునికి నరాయణము పరమ ధర్మపథముల శిల్పన్. (మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం. మాఘ బ. తదియ మంగళవారం

జార్జ్ మైదానం

—:o:—

లావోస్‌లో జార్జ్ మైదానం ఉత్తర వియత్నాం చేతుల్లో పడ్డట్టు వార్తలు వస్తున్నాయి. అనగా ఆ ప్రాంతం తిరిగి కమ్యూనిస్టుల చేతుల్లోకి పోయిందన్నమాట.

జార్జ్ మైదానాన్ని లావోస్ ప్రభుత్వ సైన్యాలు 1969 లో సాగించిన ఒక విజృంభణలో వశపరచుకొన్నాయి. అప్పటినుంచీ ఈ ప్రాంతాన్ని తిరిగి తాము వశంచేసుకోవాలని కమ్యూనిస్టులు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

ముందు అయితే ఉత్తర వియత్నాం తమ సైన్యాలకి లావోస్‌లో లేవని అంటూ వచ్చింది గాని, ఇప్పుడు అక్కడి ఉత్తర వియత్నాం సైన్యాలు కనీసం 40,50 వేలదాకా ఉన్నట్లు చెబుతూ ఉంది. ఇప్పుడు ఆ సైన్యాలు ఈ జార్జ్ మైదానాన్ని ఆక్రమించుకుని ఉంటాయి.

ఈ మైదానం చాలా కీలక ప్రాంతంలో ఉంది. నిజానికి అది మైదానం కాదు మైదానం వంటి పీఠభూమి. లావోస్ రాజధాని వియంతియేన్‌కు 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఉత్తర వియత్నామీలు ఎందుకు ఈ మైదానాన్ని ఆక్రమించుకున్నారు అంటే అందుకు ఒకటి రెండు ముఖ్యమైన కారణాలను చెప్పవచ్చు.

(1) లావోస్‌లో దక్షిణ ప్రాంతం మీదుగా - హోచిమిన్ - మార్గం పోతుంది. ఆ మార్గం మీదుగా, దక్షిణ వియత్నాంలోని తమ సైన్యాలకు గెరిల్లాలకు, పరికరాలు సరుకులు చేరవేస్తూ ఉంటారు. అంతేగాక సైన్యాలను నడిపిస్తూ ఉండవచ్చు. ఆ హోచిమిన్ మార్గం రక్షణకు ఆ మార్గానికి అంతరాయం లేకుండా ఉండటానికి ఉత్తర వియత్నాం ఈ పని చేసి ఉండవచ్చు. (2) ఈ ప్రాంతం 1969 వసంత కాలానికి పూర్వం, కమ్యూనిస్టుల చేతుల్లోనే ఉంది. దానిని ఆ వసంతంలో లావోస్ ప్రభుత్వ సేనలు ఆక్రమించుకున్నాయి అప్పటినుంచీ కూడా ఆ మైదానాన్ని తమ వశంలోకి తెచ్చుకోవాలని కమ్యూనిస్టులు తాపత్రయం చెందుతునే ఉన్నారని విమర్శజ్ఞుల భావనగా ఉంది

ఇప్పుడు ఏ కారణంచేత ఈ మైదానాన్ని ఆక్రమించుకొన్నా, లావోస్ వ్యవహారాలలో ఉత్తర వియత్నాం సైనికంగా జోక్యంగా పెట్టుకొన్నట్లు నిరూపణం అయిపోతూ ఉన్నది ఇది ఇంకో ఏడేళ్ళున్నా చేస్తే, ఈపాటికి ప్రపంచంలోని అభ్యుదయవాదులంతా "దురాక్రమణ" "దురాక్రమణ" అనే వారు. దురాక్రమణ అన్నది సర్వ సర్వత్రా ఖండింపబడవలసి ఉంది. అది ఒకచోట ఖండించబడి, ఒకచోట మౌనం వహించబడుతూ ఉన్నప్పుడు రాజకీయ తంత్రం అవుతుందేమో కాని మానవీయతగాని, రాజకీయ మైన నిజాయితీకాని కాజాలదు

ఇప్పుడు దక్షిణ వియత్నాంలో యుద్ధం కొంత శృతి తగ్గించబడిన ధోరణి నడుస్తూంది. 'టెట్' పండుగలలో ప్రతిసారీ ఏదో పెద్ద విలయం జరుగుతూ, అది 'టెట్' విజృంభణ అనే పేర పిలవబడుతూ ఉంది ఈ సంవత్సరం చిల్లర సంఘర్షణలు జరిగినా, గొప్ప నిర్విరామణం ఏమీ కన్పించడం లేదు.

అందువల్ల దక్షిణ వియత్నాంలో యుద్ధ శృతి తగ్గించి కమ్యూనిస్టులు లావోస్‌లో ఆ తీవ్రతను హెచ్చు చేస్తున్నారా అనిపిస్తుంది. ఇప్పుడు ఈ లావోస్ సంగ్రామాన్ని గురించి వస్తున్న వార్తలనుబట్టి మారినట్లయితే అచ్చట ఈ ఉత్తర వియత్నామీల విజృంభణం జార్జ్ మైదానంతో ఆగేట్లు కన్పించడం లేదు. ఆ సమీపంలోని శాంటాంగ్ మాంగ్లో పట్టణాలలో దేశమీద నైనా ఆ సైన్యాలు పడివచ్చునని వియంతియేన్‌లోని సైనిక నిపుణులు భావిస్తున్నారు. దీనిని బట్టి ఇప్పుడు ఉత్తర వియత్నామీలు ఆ లోయలలో యుద్ధాన్ని తీవ్రం చేస్తారా అనిపిస్తుంది అంతేగాక ఎక్కడో ఒకచోట ఈ యుద్ధంగాని, ఉద్రేక స్థితిగాని ఉంటేనేగాని అది కమ్యూనిస్టు పద్ధతి అని అనిపించుకోదన్న అభిప్రాయాన్ని ఒక సిద్ధాంతం క్రింద ఈ కమ్యూనిస్టులు రూపొందిస్తున్నారా అని కూడా అనిపిస్తుంది. అటు రష్యా దగ్గర నుంచి, ఇటు ఉత్తర వియత్నాం వరకూ ఉన్న కమ్యూనిస్టు రాజ్యాల పద్ధతిని మార్చివేస్తే ఏదో ఒక ఉద్రేక స్థితిలో ఆ రాజ్యాలు నడుస్తూ ఉండటం గోచరిస్తుంది. ఇది ప్రపంచ శ్రేయస్సుకు శాంతికి, ఎంతవరకు దోహదకారియైన పద్ధతో ఆ కమ్యూనిస్టు మేధావులేగాక ప్రజాస్వామ్య వాదులైనవారంతా ఆలోచించవలసి ఉంటుంది. ముఖ్యంగా భారత జేశంలోని "అభ్యుదయ వర్గాల" వారు ఈ రకమైన సత్రాల అర్థం ఏమిటో విచారించుకోవలసిన అవసరం కన్పిస్తుంది.

పటాస్కర్‌కు లోక్‌సభ జోహారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: మాజీ గవర్నర్లు, కేంద్ర న్యాయమంత్రి శ్రీ పటాస్కర్ మృతికి లోకసభ నేడు సంతాపం ప్రకటించింది.

పార్లమెంటులో శ్రీ పటాస్కర్ చేసిన సేవకు ప్రధాని శ్రీమతిగాంధి, సభాపతి శ్రీ ధిల్లాన్ వివిధపక్ష నాయకులు జోహార్లు అర్పించారు.

శ్రీ పటాస్కర్ స్వస్థలం సంగ్రం సంస్థానం ఒక నియోజకవర్గం నుంచి ఎన్నికలు జరిగినప్పుడు ఆయన ప్రతిపక్షాలకు ఒక గట్టి సవాలు విసిరేవారు. ఆయన ప్రగతిశీలుడు, అట్టడుగున వున్నవారికి సేవచేయటంలో ఆయన జీవితం గడిచిపోయిందని ప్రధాని ప్రకటించారు.

గత కొద్దికాలంగా ఆనేక ముఖ్యాంశాలపై శ్రీ పటాస్కర్ తమకులేఖలు వ్రాస్తూండేవారని శ్రీమతిగాంధి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలమధ్య విభేదాలు, అల్లరులు రాజ్యాంగ, రాజకీయ సంబంధాలకు ప్రాధాన్యం వహిస్తారు. ఈ ప్రత్యేకత, విశిష్ట శంకిత మయినే, గవర్నర్ తన రాజ్యాంగాధికారాలను ఫెడరల్ సంబంధాలకు భంగం వాటిల్లకుండా నిర్వహించలేదు.

కేంద్రంలో రాజకీయపు మనుగడకు తీవ్రంగా జలరుగుతున్న సంఘర్షణరాజ్యాంగ పద్యాదలను పాటించ నప్పుడు, గవర్నర్ రాజకీయంగా నిష్పాక్షికుడుగా వుండాలనే సిద్ధాంతానికి భంగం వాటిల్లక తప్పదు. అలాంటప్పుడు, గవర్నర్లను కూడా ఎన్నికల పద్ధతులకు గురి చేయడమనే ప్రత్యామ్నాయ విధానమే పరిశీలించి ఎవరి రాజకీయ నిష్పాక్షికత సందేహించ బడినందో, అలాటి [illegible] చేయబడిన గవర్నర్లు [illegible]డడం ఉభయ పద్ధతులలోను చెడుపే.

పరోక్షమయిన ఒత్తిడి

ఉత్తర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రవర్తనం ఒత్తిడి, చాల పరోక్షంగావున్న ఆటి, బీహార్‌లో జరిగిన ఒత్తిడికన్నా తక్కువయిన దేమీ కాదు. ప్రధానమంత్రి రాజకీయ దూత శ్రీ డి. పి. మిశ్ర ఒక ఉపార్జనమయిన రాజకీయపు ఎదురుఎత్తు ఉన్నతస్థాయి రాజకీయ పు చదరంగంలో ఎత్తులు వేసినా పారడం కష్టంగా కనిపించే ఈకాలంలోను — వేశారు., శ్రీ చరణ్‌సింగ్ దానికి తగినట్టు ఆచరణంగానికి సిద్ధపడడమే కాక, శ్రీ మిశ్రా ఎత్తులకు పరైన ఉత్తరాన్ని నిలిచి బద్దారు. ఆయన ఈ పరిస్థితిలో ఎంత లాభం పొందారో అంత లాభమూ పొందారు. ఇలా చేయడంలో, లాభమూ పొందారు. అలా చేయడంలో తనకుకూడా విధియమనిబంధనలను గౌరవించడం కన్నా, ఎదుటి వారిపై విజయం సాధించడమే తనకు ముఖ్యమని ప్రజలకు చాటారు.

(ఇది శ్రీమతి గాంధీకి, శ్రీ చరణ్ సింగ్ [illegible] శ్రీమతి గాంధీ విజయాలవెల్లి దీపలో పెరిగింది. శ్రీ చరణ్ సింగ్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. కొత్త కాంగ్రెస్ అయినను సమర్థించడానికి ఉద్రేకపడడం, లక్నోలోను, న్యూఢిల్లీలోను కార్యకలాపాలు సాధ్యకకోసం కాదు. పాత కాంగ్రెసును పడగొట్టడమనే మహత్తర వ్యతిరేకాత్మక విజయ సాధనకోసం తప్ప మరొకటి కాదు.

శ్రీ చరణ్‌సింగ్ ప్రవర్తనే అత్యంత సమర్థనీయత కావడం కాలలక్షణం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర కేంద్రాలకు మధ్య ఫెడరల్ సంబంధాలకు ఒక సంప్రదాయం నెలకొల్పినా, అది రాష్ట్ర ప్రభుత్వాలమధ్య విభేదాలు, అల్లరులు రాజ్యాంగ, రాజకీయ సంబంధాలకు ప్రాధాన్యం వహిస్తారు. ఈ ప్రత్యేకత, విశిష్ట శంకిత మయినే, గవర్నర్ తన రాజ్యాంగాధికారాలను ఫెడరల్ సంబంధాలకు భంగం వాటిల్లకుండా నిర్వహించలేదు.

కేంద్రంలో రాజకీయపు మనుగడకు తీవ్రంగా జలరుగుతున్న సంఘర్షణరాజ్యాంగ పద్యాదలను పాటించ నప్పుడు, గవర్నర్ రాజకీయంగా నిష్పాక్షికుడుగా వుండాలనే సిద్ధాంతానికి భంగం వాటిల్లక తప్పదు. అలాంటప్పుడు, గవర్నర్లను కూడా ఎన్నికల పద్ధతులకు గురి చేయడమనే ప్రత్యామ్నాయ విధానమే పరిశీలించి ఎవరి రాజకీయ నిష్పాక్షికత సందేహించ బడినందో, అలాటి [illegible] చేయబడిన గవర్నర్లను [illegible]డడం ఉభయ పద్ధతులలోను చెడుపే.

పరోక్షమయిన ఒత్తిడి

ఉత్తర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రవర్తనం ఒత్తిడి, చాల పరోక్షంగావున్న ఆటి, బీహార్‌లో జరిగిన ఒత్తిడికన్నా తక్కువయిన దేమీ కాదు. ప్రధానమంత్రి రాజకీయ దూత శ్రీ డి. పి. మిశ్ర ఒక ఉపార్జనమయిన రాజకీయపు ఎదురుఎత్తు ఉన్నతస్థాయి రాజకీయ పు చదరంగంలో ఎత్తులు వేసినా పారడం కష్టంగా కనిపించే ఈకాలంలోను — వేశారు., శ్రీ చరణ్‌సింగ్ దానికి తగినట్టు ఆచరణంగానికి సిద్ధపడడమే కాక, శ్రీ మిశ్రా ఎత్తులకు పరైన ఉత్తరాన్ని నిలిచి బద్దారు. ఆయన ఈ పరిస్థితిలో ఎంత లాభం పొందారో అంత లాభమూ పొందారు. ఇలా చేయడంలో, లాభమూ పొందారు. అలా చేయడంలో తనకుకూడా విధియమనిబంధనలను గౌరవించడం కన్నా, ఎదుటి వారిపై విజయం సాధించడమే తనకు ముఖ్యమని ప్రజలకు చాటారు.

(ఇది శ్రీమతి గాంధీకి, శ్రీ చరణ్ సింగ్ [illegible] శ్రీమతి గాంధీ విజయాలవెల్లి దీపలో పెరిగింది. శ్రీ చరణ్ సింగ్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. కొత్త కాంగ్రెస్ అయినను సమర్థించడానికి ఉద్రేకపడడం, లక్నోలోను, న్యూఢిల్లీలోను కార్యకలాపాలు సాధ్యకకోసం కాదు. పాత కాంగ్రెసును పడగొట్టడమనే మహత్తర వ్యతిరేకాత్మక విజయ సాధనకోసం తప్ప మరొకటి కాదు.

శ్రీ చరణ్‌సింగ్ ప్రవర్తనే అత్యంత సమర్థనీయత కావడం కాలలక్షణం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర కేంద్రాలకు మధ్య ఫెడరల్ సంబంధాలకు ఒక సంప్రదాయం నెలకొల్పినా, అది రాష్ట్ర

రాజకీయ వ్యాఖ్యానం

ఢిల్లీ రాజకీయాలు: గోవా నిర్లిప్తత

రాజకీయాల నిషాలో మునిగి తేలుతున్న ఢిల్లీలోనివారికి గోవా బలపర్చకమైన ఔషధంలా దనిచేస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో శ్రీ చరణ్‌సింగ్ తొత్తి కాంగ్రెసు సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నా, బీహారులో శ్రీ దరోగా రాయ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టి తన మనోవాంఛితాన్ని ఈడేర్చుకున్నా గోవాప్రజలకు ఆ విషయాలేవీ అక్కర్లేదు.

ఉదాహరణకు గోవా ముఖ్యమంత్రి శ్రీ దిల్లీప్రైనా వారు విధిగా తమ పదవి పోగొట్టుకోవాలి.

గోవాలోని ప్రధాన సంపద ముడిఇనుము. జపానీయుల కొలుములకు గాను దీనిని త్రవ్వి తీసి ఉండలుగా తయారు చేయాలి. ఫెనీ, గోవన్ జీడి, తాటిపారాయిని తయారు చేయాలి. జీవితాన్ని వ్యాపారాన్ని సాగించాలి. గోవాకు సంబంధించినంతవరకు అధికారానికి పరుగులు పెట్టడం పనికిమాలినదిగా ఉంటున్నది.

* * *

గోవా భారత్‌లో భాగమై ఎనిమిదేళ్లు అయింది. అంతకు ముందు శతాబ్దాలతరబడి పోర్చుగీసువారు గోవాను పరిపాలించారని గోవాపై వారి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. అది సహజమే. ఈ ప్రాంతం అంతటా మద్యపానశాలలు ఉన్నాయి. దాదాపు ఒక కారణం. మరో కారణం ఏమిటంటే బీర్ దొరుకును' అనే బోర్డు కనబడుతుంది వ్యవహరించడానికి అలవాటు పడ్డారు. ఆపద్ధ ఇటువంటి నిర్మాణాశయం భారత్‌లో బహుశా ఇవొక్కటే కావచ్చును.

పాత గోవాను అంతా పరిత్యజించారు. అక్కడ మిగిలి ఉన్న క్రైస్తవ దేవాలయాలకు శ్రద్ధాసక్తులు ఉన్న క్రైస్తవులు వెళ్ళి వస్తుంటారు. నవాజీలోని ప్రభుత్వ భవనాలు, స్వంత ఇళ్ళు, ఇదివరలో విశ్రాంతిగా గడిపిన యుగంలో అక్కడ జీవితం ఎంత హుందాగా సాగిపోయింది చాటుతుంటాయి. అందమైన గోవా బీచులు హిప్పీలకు మోస్ట్ స్థలాలుగా ఉంటున్నాయి. అయితే హిప్పీల ప్రజల నైతిక ప్రమాణాలకు వాయుదాల వద్దతిని ఒక్కొక్కటి ఎనిమిదేల రూపాయిలకు దొరికేటట. స్కాచ్ విస్కీ సీసా పన్నెండు రూపాయిలకు దొరికేదట. రాబడివన్ను ఉండేదికాదట. చౌకలో నుంచి ప్రాంతాలు పుష్కలంగా దొరికేటట.

అయితే ఇంతకన్నా తెలివైన గోవన్లు ఈ విషయాలతోపాటు పోర్చుగీసువారి పాలనలో భాగ ప్రకటనా స్వాతంత్ర్యం ఉండేది కాదని, వార్తాపత్రికలు ఉండేవి కావని, ప్రభుత్వ గెజెట్లు మాత్రమే ఉండేవని కూడా చెబుతారు. అయితే ఇదివరలో అనుభవించిన మంచి విషయాలను తలుచుకోవడం మానవ స్వభావం. గోవన్లు తమవాడు తమ రాజకీయ ప్రతిపత్తికి సంబంధించిన స్వాతంత్ర్యాన్ని అంగీకరిస్తున్నారు. కాని పోర్చుగీసువారి పాలన నుండి తమను విడిపించిన వారిని, వారికి కృతజ్ఞతాభావం లేదు.

గోవాలోని మిగతా ప్రాంతాలవారితో పోల్చి చూస్తే, గోవన్లు ధనికులు. వారి సంపదకు ఆధారం బాగా ఎక్కువగా ఉంది. పారిశ్రామికరంగంలో ఆదివరకన్నా ఎక్కువ వస్తువులు ఉత్పత్తి చేస్తున్నారు. ఇది గోవా తన్నుగోలిక స్వరూపాన్ని మార్చివేస్తున్నది.

గోవన్లు ఇప్పటికి వెనకటి రోజులను గురించి మాట్లాడుతుంటారు. బంగారం దుంపలు పోలెండు నుండి వచ్చేవని, పాలకు స్కాట్లాండ్ నుండి వచ్చేవని వారు చెబుతుంటారు. దిగుమతి చేసుకోబడిన వాటి వివరాలు ముప్పై ఆరు సంవత్సరాలు.

వెనకటి రోజుల ప్రభావం గోవాలో అనేక విధాలుగా కనిపిస్తున్నది. ఇందులో కొన్ని అనుకున్నవి, పరికొన్ని అనుకోనివి. ఈ ప్రాంతం జనాభాలో సుమారు 39 శాతం మంది కేథలిక్కులు. కొద్ది మంది ముస్లిమ్‌లు, తదితర అల్పసంఖ్యాక వర్గాల వారు తప్పితే మిగతా వారంతా హిందువులు. 1962 లో జనాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు హిందువులు, కేథలిక్కుల మధ్య సంఘర్షణలు చెలరేగాయి. కేథలిక్కులు అంతా మొదటి నుండి ఈ ప్రాంతం మహారాష్ట్రలో విలీనం కావడానికి వ్యతిరేకిస్తూనే వచ్చారు. వారితోపాటు చాలామంది హిందువులు అలు చేసి నిర్దిష్ట మైన నిర్ణయాన్ని తీసుకోలేదు.

కాని గోవా విలీనం కావాలని కోరిన మహారాష్ట్ర వాది గోమాంతక్ పార్టీకి చెందిన శ్రీ బందోర్కర్ అధికారానికి వచ్చారు. ఆయన నేడు ఈ ప్రాంతాన్ని తమకు మాతృభూమి అయిన మహారాష్ట్రలో విలీనం చేయాలని ఆశపడుతున్నారు. ఆయన అధికారంలోకి రావడాన్ని, తమిళనాడులో డి. ఎం. కె. అధికారంలోకి రావడంతో పోల్చవచ్చును. పోర్చుగీసువారి పరిపాలనలో ఎంతో అవమానింపబడిన, తగు సౌకర్యాలు, పాఠశాలలు లేని హిందువులకు ఆయన ప్రతినిధుల్లా కనిపిస్తున్నారు. అల్ప సంఖ్యాక వర్గాలకు సంబంధించి గొప్పతనం మైన స్థానాన్ని సంపాదించి పెడతారని శ్రీబందోర్కర్ అంటున్నారు అందులో అతిశయోక్తి లేకపోలేదు. కేథలిక్కుల పార్టీయైన యునైటెడ్ గోవన్ పార్టీ గోవాలోని మరో ప్రముఖ రాజకీయ నాయకుడు డాక్టర్ జాక్ డి సెక్విరా ఈ పార్టీని నడిపిస్తున్నారు. ఆయన కుటుంబానికి సారమైంతు సభ్యుడు

గోవా మహారాష్ట్ర లో విలీనం కావాలనే విషయంలో శ్రీ బందోర్కర్ ఆసక్తి కొంత సన్నగిల్లినట్టు కనిపిస్తున్నది. అయితే వాతకోతలో ఆయన ఒకవేళ గోవా విలీనం కావాలనే అంటున్నారు. గోవన్లలో చాలామంది బొంబాయిలో నివసిస్తున్నారు కాబట్టి ఇది ఆర్థిక సమస్యేకాని భాషాపరమైన సంబంధించిన సమస్య కాదని ఆయన అంటున్నారు. కాని విలీన సమస్య ఇప్పుడు చల్లారిపోయింది. దానిని తిరిగి కదిపితే అది గోవాకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. దేశంయొక్క ప్రాతిపదికి విలువను పెంచుకుంటూ గోవాను తన బ్రతుకేదో తనను బ్రతకనిస్తే అది గోవాకు భారతదేశానికి కూడా క్షేమం.

పోర్చుగీసు పాలన అంతం కావడంతో అర్థికాభివృద్ధికి సంబంధించిన అధునాతన కార్యకలాపాలను, పరిశ్రమలను నిర్వహించడానికి నిర్దయత్తుతో వ్యవహరించే పద్ధతులను వదిలిపెట్టాలనే గోవాను హెచ్చరించినట్లు అయింది. ఈ ప్రాంతం అభివృద్ధికి చెందిన కార్యకలాపాలను తృతీయ పంచవర ప్రణాళికలోని ఆఖరి సంవత్సరంలో చేర్చారు. అర్థికాభివృద్ధి సూచనలను గమనించడానికి గోవాలో గణాంక శాస్త్రవేత్తలను నియమించారు. భారత పంచవర ప్రణాళికలోని సుపరిచిత లక్షణాలన్నీ అక్కడా కనబడటం ప్రారంభమైంది.

గోవా భారతలో చేరి ఎనిమిదేళ్ళయినా అక్కడ సాధింపబడిన అర్థికాభివృద్ధి విశేషంగాలేదు. అయితే ఒకటిమాత్రం కొట్టచ్చినట్టు కనబడుతున్నది. అదేమంటంటే— ప్రజల మనస్తత్వాన్ని మార్చడంలో ఎంతో అభివృద్ధిని సాధించారు. కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఒక ప్రయోగాత్మక వ్యవసాయ క్షేత్రం పని చేస్తున్నది. ఈ వ్యవసాయ క్షేత్రంలో దియ్యం, కొబ్బరికి సంబంధించిన కొత్త రకాలను ప్రయోగించి చూస్తున్నారు. గోవను తూర్పు ఆఫ్రికాను వదిలిపెట్టి రావలసివచ్చినందువల్ల గోవాలోనున్న పరిశ్రమలు విస్తారంగా తగ్గిపోతున్నాయి. నానాటికీ అధికంగా గోవను కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులను గురించి మాట్లాడుతున్నారు.

ఈ పనులు జరగడం కష్టంతో కూడిన పనే. మాన్‌డేలనైన ఆనందపూర్తిగా ఉన్నవంటున్న గోవా ప్రజలు మొదటినుండి ఎంత తీవ్రకృషి చేసుకుంటూ వస్తున్నారో చూచిస్తున్నది. పడవల్లో వచ్చిన దాటాలంటే లవొక సింహావలోకనం అని స్థానిక వార్తా పత్రిక ఒకటి వ్రాసింది. అది లక్షరాల నిజం. గోవను దియ్యం ఉత్పత్తిని పెంచాలంటే ఎంతో కష్టపడి పని చేయాలి. అందుకు వారు సిద్ధపడగలరా? కేరళలోని కొబ్బరికాయల ఉత్పత్తిలో పోల్చిచూస్తే గోవాలో వాటి ఉత్పత్తి చాలా తక్కువగా ఉన్నది. గోవాలో కొబ్బరిచెట్ల ఫ్యాక్టరీలు లేనేలేవు.

త్రానుకు మరో కొసన పాలి గన్నుల మూసలు [illegible] ఉన్నారు. ఆయన పరిశ్రమలో ప్రవేశించిన ఆధునిక వ్యక్తి. ఢిల్లీలోని ప్రభుత్వ కార్యాలయాల పద్ధతులన్నా, జాప్యమన్నా ఆయనకు చిరాకు. ఆయన ఉన్నదున్నట్టు చెబుతారు—" నేను వార్తా పత్రికలు చదవను. గోవా రేడియో వార్తలు వినను. ఢిల్లీలో జరుగుతున్న దంతా వాకు చాలా చిరాకుగా ఉంటుంది" శ్రీ సమంత్ తన కారులో గనుల మట్టూ తిరిగి వస్తుంటారు.

గోవాకో మూడోవంతు ప్రాంతానికి గనుల త్రవ్వకానికి సంబంధించిన రాయితీలు ఉన్నాయి(ముఖ్యమంత్రికి సుమారు ఇనుము గనులు ఉన్నాయి. క్రిందికేడు ఎగుమతుల వల్ల సమారు మూడు లక్షల మిలియన్ రూపాయలను ఆర్జించారు. కానిఆస్ట్రేలియా వర్షనుండి పోటీ పెరిగిపోతున్నది. ఆ కారణంగా గని యజమానులు ఆందోళనపడుతున్నారు.

భారీ ప్రాజెక్టులు నిర్మాణమప్పుడుమాత్రమే గోవా ఆర్థికంగా తన కాళ్ళపై తాను నిలబడగలదన్న విషయాన్ని గోవాలో ఇంచుమించు ప్రతిఒక్కరు అంగీకరిస్తున్నట్టు కనబడుతున్నది. శిల్పాయిల్‌తో కలిసి పెద్ద సారాబట్టీ కొకటి ప్రారంభించవచ్చునని వారు. నీటితోపాటే ఒక మందుల ఫ్యాక్టరీని నెలకొల్పారు. ఇర్లా ఎరువుల ప్రాజెక్టు ఉండనే ఉంది.

చిట్టచివరకు ఈ ప్రాజెక్టుకు అనుమతిని యివ్వడంతో గోవాలో కొందరు దానికి వ్యతిరేకమైన అభిప్రాయాన్ని, మరికొందరు అనుకూలమైన అభిప్రాయాన్ని ప్రకటించారు. అయితే ఈ ప్రాజెక్టు పేర్కడేకొత్త పంచర్ ఇది ఉద్యోగకాలాలను కల్పిస్తుంది కాబట్టి గోవన్లలో చాలామంది తమ పార్టీని ప్రకటించారు. గని పరిశ్రమకు సంబంధించిన గొప్ప ప్రముఖులే, శ్రీ చంద్రశేఖర్ ఇటీవల గోవాను సందర్శించడానికి సంబంధం ఉన్నదంటున్నారు. శ్రీ చంద్రశేఖర్ గోవాను సందర్శించినప్పుడు ఆయన ఈ ప్రాజెక్టును వ్యతిరేకించారు. గోవాలోకి వైట్ వ్యక్తిరావడం గోవా పారిశ్రామికవేత్తలలో కొందరికిబహుశా ఇష్టం లేదేమో. ఎందుకంటే, వ్యాపారప్రపంచంలో వారి స్థానం తగ్గిపోతుంది.

ఎనిమిదేళ్లలో విద్యారంగం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించినట్టు గోవాలో ప్రతిఒక్కరూ ఒప్పుకుంటారు. ఇదివరలో ఈ ప్రాంతంలో ఒక్క కళాశాల కూడా ఉండేదికాదు. ఇప్పుడు రెండు కళాశాలలు ఉన్నాయి. అటికి, కళాశాలకు వెళ్ళి చదువుకోవాలన్న ఆసక్తి గోవన్లకు ఉన్నది. ఆ విషయాన్ని వారు గర్వపడుతారు. కాని కళాశాల చదువు పూర్తి చేసుకుని చట్టబద్ధులు అవుతున్న యువకులు, యువతులు సమస్యలను సృష్టిస్తారు. గోవాలో పేర్కడేకొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు పేరందరికీ ఉద్యోగావకాశాలు కల్పించగలవా?

ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, గోవాలో అర్థికాభివృద్ధిని పంచవర్ష ప్రణాళికల పద్ధతిలోనే సాధించడం జరుగుతున్నది. ఇటువంటి చోటులోని సౌందర్యాన్ని ఎవరూ కాదనలేరు. ఇటువంటి ప్రకృతిశోభ ఇంకా ఇంకా ఎంతో మంది యాత్రికులను ఆకర్షిస్తున్నది.

అయినప్పటికీ ఎరువుల ఫ్యాక్టరీలను గురించేదాని టూరిజమ్‌ను ఒక భారీ పరిశ్రమగా అభివృద్ధి పరచాలని ఎవరూ శ్రద్ధగా ఆలోచిస్తున్నట్టు కనబడదు. గోవా పొందవలసిన అభివృద్ధికి కొంత ఆర్థికాన్ని, ప్రాచీన విశేషాలను వెలికితీసుకు రావడానికి భారీ పెట్టుబడులను పెడితే ఎరువుల ఫ్యాక్టరీల అవసరం ఏమంత ఉండదు. గోవా తన అభివృద్ధికి డబ్బు సంపాదించుకోగలదు. ప్రణాళికలోని కేటాయింపులను అలా ఉంచితే కేంద్రం ఏటా సుమారు పదు కోట్ల రూపాయిల సబ్సిడీని ఇస్తున్నది.

దాని ఎరువుల ఫ్యాక్టరీలకు ఇప్పుడు ఆదరణ లభించింది. భారత అర్థికాభివృద్ధికి సంబంధించిన తుది చిహ్నంకోసం గోవన్లు ఆందోళనను ప్రారంభించారు. వారు తమకు ఉక్కు ఫ్యాక్టరీ కావాలంటున్నారు. వారికి ముడి ఇనుము ఉన్నది. తమ ముడి ఇనుమును ఇతర దేశాలకు అమ్మడం వారికి మరింత కష్టమైపోతుంది. వారికి భారతలోకల్లా అత్యుత్తమమైన సహజ వాతావరణం ఉన్నది. ఈ కారణాలవల్ల వారు ఉక్కు ఫ్యాక్టరీ కావాలని అడుగుతున్నారు. వారికి కావలిసిందల్లా లోన్సు ఉపాయా! గోవా 'మొనాకో' గా తయారుకాదు

('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

అవకాశవాదమూ, నిరోధ పద్ధతి

శ్రీమతిగాంధి మళ్లీ అదే సాధించారు. పతనం అనివార్యమనుకొన్న పరిస్థితినుంచి ఆమె శక్తిమంతురాలుగా పైకి వచ్చారు. ఇక సమయమా—పార్లమెంటు బడ్జెట్ సమావేశ సమయం గమనికి—ఇంకకన్నా మంచిది వుండదు. ఈ కారణంగా ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాల పార్లమెంటు సభ్యుల వర్గాలు, తమ రాష్ట్రాలలో కొత్త కాంగ్రెస్ అనరాతో ఏర్పడిన ప్రభుత్వం పుస్తంతవరకు శ్రీమతి గాంధికి ప్రతికూలంగా వోటు చేసేముందు మరొకమారు ఆలోచించవలసి వుంటుందనడం స్పష్టం.

ఈ విజయం శ్రీమతిగాంధి ప్రభుత్వానికి దనడంకన్నా శ్రీమతి గాంధిదే అనడంవేలు. ఎందుకంటే ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో పాత కాంగ్రెస్ వైపుమొగ్గి మళ్లివుంటే, కేంద్రప్రభుత్వానికి ఆందోళన కలుగడం మాత్రమేకాక, అవి తప్పక నష్టపడి వుండేది. ముందు పేర్కొన్నట్టు హిందీ మాట్లాడే రాష్ట్రాలలో తగిన ఆధారంలేక ప్రజలకు ఆమె నాయకత్వం దెబ్బతినవలసినదిగా బేధ్యంగా వుండేది. ఆమె ప్రధాని పదవిలో వుండేదే అయితే ఏదో నామమాత్రంగా వుండేది కాని, నాయకురాలుగా వుండేదికాదు. లోగడ కొన్ని వారాలుగా పున్న పైశాచికకాస సాగివుంటే ఆమె ఎంత నష్టపడేది ఈ రెండు రాష్ట్రాలలో వ్యూహరచనవల్ల అంత విజయం సాధించారు.

విజయం విలువ

అయితే, ఈ విజయం విలువ చాలాభారీగా వుంది.: ఆగస్టులో లాగ, ప్రజాస్వామ్య వ్యవస్థకు పార్టీ సిద్ధాంతాలకు దెబ్బగానే వుంది. గవర్నర్లు రాజకీయ నిష్పక్షికత విషయంలో ముందుకూడా సందేహాలు వుత్పన్నమయ్యాయి., కాని రాష్ట్రరాజకీయ భవిష్యత్తు గురించిన గవర్నర్ పదవిపు ప్రస్తుతం పాట్నాలో జరిగినట్టు ఇంత తీవ్రంగా —కేంద్రంలో అధికారంలో వున్న పార్టీకి అనుకూలంగా మారినట్టు ముందెప్పుడూ మారలేదు. ఒక బుధవారం గవర్నర్ శ్రీ నిత్యానంద కానుంగోకు పరిస్థితి అస్థిరంగా వున్నట్టు, రాష్ట్రపతి పరిపాలన కొనసాగడం అవసరమయినట్టు కనిపించింది. కాని, వారం ముగిసేలోగా, కొత్త కాంగ్రెస్ నాయకుడు దరోగారాయ్‌ని కనిపెట్టడం, ఆయనకు ప్రభుత్వం నెలకొల్పడానికి ఆహ్వానించ డానికి తగినంత మెజారిటీవున్నట్టు కనిపించడం సంభవించింది.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీగోపాలరెడ్డి ప్రవర్తించిందాన్ని ఆలోచించడానికి అవకాశం లేదు. రాష్ట్రంలో రాజకీయపు పాత్రలు విభ్ర

మార్కెట్ విలువనుబట్టి ఆస్తిపై పన్ను విధించడం అనుచితం

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ రేటుపేయర్ల సంఘం రాష్ట్రవర్గం విమర్శ: మార్చిలో మహాసభ ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 23: ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ రేటుపేయర్లు అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిన్న సాయంత్రం 3 గంటలకు శ్రీ రామమోహన గ్రంథాలయంలో శ్రీ వడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతను జరిగినది. తాడేపల్లి, సూరాం, ఒంగోలు, నరసాపురం, తిరుపతి, గుంటూరు, గుడివాడ, మచిలీపట్నం, గుంటూరు, వీరాల, పామ్నూరు, విజయవాడ పెట్టణముల నుండి సభ్యులు, చాలా రేటుపేయర్ల సంఘముల అధ్యక్ష, కార్యదర్శులు హాజరైనారు. శ్రీ పేరాల లక్ష్మణరావు ప్రార్థన చేశారు.

తొలుత ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి స్వాగతంచెప్పి సంఘ కృషిని వివరించి, 1965 మున్సిపల్ చట్టములోని అక్కులపై మార్కెట్ వాల్యూమీద పన్ను విధించే విధానమును విమర్శించి, ఆచరణలోగల చిక్కులను వివరించి, ప్రభుత్వం చట్టములో ఈ విధానమును సవరించేవరకు రాష్ట్ర వ్యాప్తాంగ్యాందోళన జరగాలని, ఆం.ప్ర. రేటుపేయర్ల మహాసభ జరగాలని ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్లాలని సూచించారు.

అధ్యక్షులు శ్రీ లక్ష్మీ నరసింహారావుగారు ప్రసంగిస్తూ, 1920 మద్రాసు మున్సిపాలిటీ చట్టము నాటినుంచి తమకీరంగంలో అనుభవం వున్నదనీ, క్రమక్రమంగా ప్రభుత్వం ఎన్నికైన కమ్రిలుపాలకులను హరిస్తూ, వివిధంగా అధికారులపరం చేస్తున్నారో వివరించి, అస్తులపై మార్కెట్ వాల్యూమీద పన్నువిధించే మాత్రం అత్యంత ప్రమాదకరమైనదనీ, కొన్నాళ్లకు అస్తులను అమ్ముకోవలసిన దుస్థితివస్తుందనీ, పొరులు మేల్కొని దీనిని తీవ్రంగా ప్రతిఘటించి, ప్రభుత్వంలో చలనం కల్గించి, ఈ విధానమును రద్దు చేయించవలె నన్నారు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చైర్మన్ల సంఘం కార్యదర్శి శ్రీ కోళ్లపర్తి నరసింహారావుగారు మాట్లాడుతూ, 1965 మున్సిపల్ చట్టం రూపొందకపూర్వంనుంచీ, చిత్తు బిల్లు నాటినుంచీ వేటినరకూ చైర్మన్ల సంఘం అస్తుల విలువలపై పన్నువిధించే మాత్రమును ప్రతిఘటిస్తున్నదనీ, రాజ్యాంగ రీత్యా, న్యాయశాస్త్రరీత్యా రాష్ట్రప్రభుత్వాలకు యిట్టి పన్నువిధించే అధికారం లేదనీ పన్నివ్రయకు కూడా విలువకట్టడం వివరీతమనీ, కోర్టుకు వెళ్లితే ఈ చట్టం వెల్లదనీ పోరాటరూపంగా వివరించారు.

శ్రీయుతులు యం. శీలామోహన్, మద్దిపాటి వెంకటరావు, ఆర్. లక్ష్మణరావు, లక్కరాజు సూర్యనారాయణశర్మ, పి. వి. సుబ్బారాయుడు, కె. రామస్వామి ప్రభృతులు మున్సిపాలిటీలలో జరుగుతున్న అక్రమాలను గురించి ప్రసంగించి, నేటివరిస్థితులలో రాష్ట్రసంఘం మార్గదర్శకత్వం వహించాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి:

(1) సంఘ ఉపాధ్యక్షులు శ్రీ యం. వి. మోహన్ (విజయవాడ), శ్రీ జి. వెంకటస్వామి నాయుడు (బందరు) మరణములకు సంతాపం నెలబుచ్చారు. (2) 1965 మున్సిపల్ చట్టములో వివరించినరీతిని, అస్తిపాలువమీద పన్నువిధిం విధానమును విజయవాడలో ప్రారంభించి వాల్యుయేషన్ అధికారులను నియమించడం జరిగినందుకు, అస్తిపాలువమీద పన్నువిధించే అధికారం మున్సిపాలిటీలకు లేదుగాన ఈ విషయమును పనాలుచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమీద హైకోర్టులో కేసు దాఖలు చేయుటకు విజయవాడ రేటుపేయర్సు అసోసియేషన్‌వారి సంకల్పమును అమోదించడమైనది. (3) ఆంధ్రప్రదేశ్ ద్వితీయ మున్సిపల్ రేటుపేయర్ల మహాసభను మార్చి నెలాఖరులోగా గుంటూరులో జరుపుటకు తీర్మానింపుతూ, గుంటూరులో ఆ మహాసభను జరుపగలమని శ్రీ లక్కరాజు సూర్యనారాయణశర్మగారు ఆహ్వానించినందున, వారి ఆహ్వానమును అంగీకరించడమైనది.

(4) ఆంధ్రప్రదేశ్‌లోరేటుపేయర్సు అసోసియేషన్‌లు జేసిన్నట్టణములలో అసోసియేషనులు స్థాపించుటకూ, మున్సిపాలిటీలలో జరుగుచున్న అవకతవకలు, మున్సిపల్ చట్టములలోని లోపములను సేకరించి గుంటూరు మహాసభలోగా కార్యవర్గమునకు నివేదించుటకు ఈ క్రిందివారిని ఉపసంఘంగా నిర్ణయించడమైనది. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అధికారిత్యా ఇందు సభ్యులు. శ్రీయుతులు యల్. సూర్యనారాయణశర్మ, ఆర్. లక్ష్మణరావు, బొల్లిన సత్యనారాయణరావు, పాన్నాడ సత్యనారాయణ, యం. శీలామోహన్, యం. మోహనరావు, కోళ్లపర్తి నరసింహారావుగార్లు సభ్యులు.

ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

—:o:—

కోనసీమలో కొబ్బరి పరిశోధన

శ్రీ పి. వి. జి. రాజు వివరణ

రాజోలు, ఫిబ్రవరి 23: కొబ్బరి పంటకు ప్రసిద్ధి గాంచి, రాష్ట్రము మొత్తము మీద హెచ్చు ప్రాంతము కొబ్బరి తోటలు కలిగిన కోనసీమ ప్రాంతములో అధునాతన పద్ధతులలో భారీయెత్తున పరిశోధనలు జరిపి రైతుకు హెచ్చు ఆదాయము సమకూర్చగలిగే నవీన పద్ధతులు, హెచ్చుమంది జనాభా బ్రతకగలిగే నూతన పరిశ్రమల నెలకొల్పుటకు తగు అవకాశములు పరిశీలించి పరిశోధనలు జరుపుట అత్యంత ముఖ్యమని ఇండియన్ కోకోనట్ డెవలప్‌మెంటు కవున్సిల్ చైర్మన్ ఇండియన్ కవున్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చ్ సభ్యులు అయిన శ్రీ పి. వి. గజపతిరాజు, రాజోలు తాలూకా సర్వజన సందర్శనములో రాజోలులో జరిగిన కొబ్బరి తోటల పెంపకం దారుల సమావేశములో తెలియచేశారు.

కోనసీమ ప్రాంతములో సుమారు 95 వేల యకరముల కొబ్బరి తోటలు కలిగి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములకు ఏటా లక్షలాది రూపాయలు పన్నుల రూపములో ఆదాయము సమకూర్చి పెట్టుచూ, ఇతర రాష్ట్రములనుండి యేటా కొబ్బరి ఎగుమతి ద్వారా కోట్లాది రూపాయలు రాష్ట్రమునకు ఆదాయము సమకూర్చి పెట్టుచున్న ఈ కొబ్బరి తోటల విషయంలో ప్రభుత్వము అలక్ష్యము చేయుచున్నదనియు, పురాతన పద్ధతులద్వారానే ఇచట తోటల పెంపకము జరుగుచున్నదనియూ, అధునాతన పద్ధతుల ద్వారా పరిశోధనలు జరిపి కొబ్బరి సీమ పరిశ్రమ, కొబ్బరి చిప్ప నుండి పొడుగు తయారు చేయు పరిశ్రమ, కొబ్బరి నీటినుండి సీరప్ వగైరా పానీయములు తయారు చేయు పరిశ్రమ కాని, కేరళలోవలె కొబ్బరి కల్లు గీత పరిశ్రమ గాని నెలకొల్పి రైతులకు అధిక ఆదాయము, హెచ్చుమంది జనాభాకు పని కల్పించే ఏ ఉపయోగకరమైన పని ప్రభుత్వము తలపెట్టుట లేదని ఇండియన్ కోకోనట్ డెవలప్‌మెంటు కవున్సిల్‌వారు తగు శ్రద్ధ తీసుకొని ఈ ప్రాంతపు అభివృద్ధిని గురించి ఆలోచించ వలసినదని పలువురు రైతులు, పరిశ్రమదారులు శ్రీ గజపతిరాజు బృందమునకు నివేదించిరి. రాజోలు సంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం ఈ పరిశీలక బృందమునకు స్వాగతమిచ్చి సంచాయితీ సమితి కార్యాలయములో సమావేశమును ఏర్పాటు చేశారు.

శ్రీ గజపతిరాజుతో ఇండియన్ కోకోనట్ డెవలప్‌మెంటు కవున్సిల్ డైరెక్టరు శ్రీతంపన్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు, ఆంధ్ర అగ్రికల్చరల్ యూనివర్సిటీ హార్టికల్చరిస్టు శ్రీ దాశరథి, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ షెరిఫ్, కోకోనట్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కాట్రగడ్డ భాస్కరరావు, అంబాజీ పేట లోని కోకోనట్ రీసర్చ ఆఫీసరు శ్రీ రామారావు ఆసిస్టెంటు ఎంటమాలజిస్టు శ్రీ కమలాకర రావు ప్రభృతులు ఈ పర్యటనలో పాలొన్నారు. ఈ పరిశీలక బృందము సోంపల్లిలో పైనేటి రంగములో నిర్వహించబడుచున్న కొబ్బరిపీచు పరిశ్రమను తిలకించిరి. ఈ పీచు పరిశ్రమలో మార్కెట్ సౌకర్యములులేవనియు, అధునాతనమైన చిన్నతరహా విషన్ సౌకర్యముల అవశ్యకతను గురించి పరిశ్రమ నిర్వహణదారు శ్రీ చంద్రగిరి సూర్యనారాయణ తెలియజేశారు. రాజోలులోని కొబ్బరి తెగుళ్ల పరిశోధనాగారము ఆసిస్టెంటు ప్లాంటు పెథాలజిస్టు శ్రీ ఎ. పాపారావు ఈ పరిశోధనా స్థానము ఈ ప్రాంతములో హెచ్చు నష్టమును తెచ్చుచున్న "రాటిపాక తెగులును గురించి చేయుచున్న పరిశోధనలను వివరించి ప్రస్తుతము ఈ ప్రాంతములో విపరీతముగా ప్రబలుచున్న "గెనోడర్మాఫిస్ట్ అనే తెగులుకు ఇంగ్లాండు, అమెరికా దేశములనుండి తెలివైన మందులు తెప్పించి చెట్లకు ఇంజక్షన్స్‌ద్వారా వ్యాధి నిరోధమునకు చేయుచున్న కృషిని వివరించారు. ఈ పరిశోధనా స్థానము జరుపుచున్న పరిశోధనను ప్రశంసించారు.

రాజోలులో జరిగిన కొబ్బరి తోటల పెంపకములదారుల సమావేశములో శ్రీ గజపతిరాజు ప్రసంగించుచూ ప్రపంచ దేశములన్నిటికోసూ కొబ్బరి నిత్యవసుల మూలపెత్తించు పద్ధతులు, మొక్కలను నాటు పద్ధతులు వివరించి హెచ్చు రాలుబడి, హెచ్చుకొబ్బరి దిగుబడి ఇచ్చే "మలయా గ్రీన్ సెమిడ్వార్ఫ్స్ వంటి హెచ్చు ఆదాయము సమకూర్చగలిగే చెట్లను నాటుటవలన హెచ్చు ఆదాయము లభించగలదని, యకరాకు 60 చెట్ల వంతున నాటితే ఆదాయము అధికము కాగలదని, ఎరువుల వాడకం వలన కూడా దిగుబడి అధికము కాగలదని ఈకోహనీమ ప్రాంతములో పురాతన పాతుద్దతులే అమలులో ఉన్నవనియు ప్రభుత్వము ఈ కొబ్బరి పరిశ్రమ విషయమై పరిశోధనలు జరిపి రైతుకు హెచ్చు ఆదాయం, హెచ్చు మందికి పని కల్పించే పరిశ్రమలు నెలకొల్పుటలో పరిశోధనలు చేయకపోవుట ఏదారకరమని, రాష్ట్ర ప్రభుత్వము ఇండియన్ కోకోనట్ డెవలప్‌మెంటు కవున్సిల్ వారిని కోరితే తాము ఈ ప్రాంతపు అభివృద్ధివిషయములో తగు కృషి చేసి తాము చేయగల్గినంత సహాయము చేయగలమని హామీనిచ్చిరి.

ఈ బృందమువారు, గూడపల్లి, కేశనపల్లి, నరసాపురపల్లి గ్రామములలోని కొబ్బరి తోటలను పరిశీలించారు. (స్వ.వి)



సోవియెట్ విమాన బలాధిపతి ఎయిర్ మార్షల్ పి. ఎస్. కాత్‌ఖోలా 18వ తేదీన హాకింపేట విమాన నాశయంలో ఆగినప్పుడు భారత ఎయిర్ వైస్ మార్షల్ శ్రీ వి. శ్రీహరి స్వాగతమిచ్చారు.

రైతుల స్థితి పటించుకోని రెవిన్యూ అధికారులు

భూమిశిస్తు వసూళ్లు తీవ్రతరం: గుంటూరు జి. సి. సి. కార్యదర్శి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 23: గత ఏడాది తుఫాను, కుంభవృష్టి మూలంగా రైతులు తీరని నష్టములకు గురియై, వ్యవసాయ పెట్టుబడులు పెట్టుకోలేని స్థితిలో వుండగా రెవిన్యూ అధికారులు శిస్తు వసూళ్ల కార్యక్రమము తీవ్రతరము చేసినందుకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లకుదిటి వెంకట్రావు నిరసన తెలియజేశారు.

రైతులు గతంలో స్టేటుబ్యాంకు నుండి, భూమితనఖా బ్యాంకుల నుండి షైర్లక్షైన, ఇతరత్రాను ఋణములు తీసుకున్నారని ప్రకృతి వైపరీత్యాలవల్ల సంవత్సరాంతమున చెల్లించవలసిన మొత్తములు చెల్లించలేని స్థితిలో వున్నారని, ఒక వైపు ఋణములవలన మరొక వైపు శిస్తు వసూళ్లవలన, తిరిగి వ్యవసాయ పెట్టుబడులు పెట్టుకోవలసి యున్నందున రైతులు తీవ్ర యిబ్బందులకు గురి అవుతున్నారని శ్రీ వెంకట్రావు చెప్పారు.

1969 లో తుఫానులు, వరదలు వలన ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంలోని ప్రజలు అనేక కష్ట నిష్ఠురములకు గురియైనారు. రైతులు కడు దైన్యస్థితిలో వున్నారు. యిట్టి స్థితుల అవగాహనకోరకు ప్రభుత్వము ఒక నివారణ సంఘమును నియమించినందుకు సంతోషం. కాని సంఘం సిఫార్సుల మేరకు ఉన్న వాస్తవ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వము రైతులకు తగిన విధముగా తోడ్పడలేనప్పుడు ఇట్టి నివారణ సంఘమువలన ప్రయోజన మేమిటి? యిట్టి కారణమును అనరాగా చూపించి తమిళనాడు ప్రభుత్వమునకు రాజకీయ ప్రయోజనము ఆశించి కేంద్ర ప్రభుత్వాధినేతలు కోట్ల రూపాయల సహాయము చేసి వున్నారు. వారి ప్రక్కనున్నవారిపట్ల కేంద్రము మొసలి కన్నీరు కార్చుచున్నది.

'రైతులు యిబ్బందులను ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సంస్థల పాత ఋణముల కార్యక్రమము నిడాడిపాటువాయిదా చేయవలసిందదిగా కోరుతున్నాను. శిస్తు రెవిషన్ యిచ్చి, కొత్త పంటలకు పరపతిసౌకర్యకలుగచేసి రైతులను ప్రోత్సహించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని శ్రీ వెంకట్రావు పేర్కొన్నారు.

ఇటీవల గుంటూరు హిందూ కాలేజీలో జరిగిన ఆంతర్ కళాశాలల నాటక పోటీలలో, "రాజీనామా" నాటిక ప్రదర్శించి చైర్మన్ పాత్రలో ఉత్తమ నటుడుగా బహుమతి నందిన శ్రీ కె. వి. రాఘవరావు (బాపట్ల కళాశాల)

ఆంతర్ కళాశాల నాటకోత్సవాలు

గుంటూరులో నిర్వహణ

గుంటూరు, ఫిబ్రవరి 21: స్థానిక హిందూకళాశాలలో జరిగిన అంతర్‌కళాశాల నాటక పోటీలలో ఈ క్రింది వారికి బహుమతులు లభించాయి. ఉత్తమ ప్రదర్శకుడు (ప్రథమ బహుమతి స్వర్గీయ కల్వగుంట నరసింగరావు రోలింగ్ పిల్లర్ దేవాలయం ప్రదర్శించిన గుంటూరు వైద్య కళాశాలకు లభించిన. ద్వితీయ బహుమతి శ్రీ బండారు రామస్వామినాయుడు రోలింగ్ పిల్లర్ మాతృశ్రీ ప్రదర్శించిన సంచలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలకు లభించింది.

ఉత్తమనటుడు—దేవాలయంలో భగవాన్ దాస్ పాత్రధారి: కె. వి. రమణారావు. ఉత్తమ నటి— దేవాలయంలో మాధవి పాత్రధారిణి: కుమారి మంజుల. ఉత్తమ సహాయ నటుడు: మాతృశ్రీలో కామరాజు పాత్రధారి సుశీలరావు. మాతృశ్రీలో గయుశ్రీ పాత్రధారి ఎస్. ఎస్. బోసుకు ఉత్తమ హాస్యనట బహుమతి లభించింది.

నాటికలు

నాటిక ప్రదర్శనలో ఉత్తమ బహుమతి: రాజీనామా ప్రదర్శించిన బాపట్ల ఆర్ట్స్, సైన్స్, కళాశాల. (స్వర్గీయ రాఘవరెడ్డి పిల్లర్) ఉత్తమ దర్శకత్వానికి ప్రథమ బహుమతి కళాశాల ప్రదర్శించిన నర్సరావుపేట ఎస్. ఎస్. ఎస్. కళాశాలకు లభించింది.

ఉత్తమ నటుడు: రాజీనామాలో చైర్మన్ పాత్రధారి: కె. వి. రాఘవరావు. ఉత్తమ నటి: సరస్వతి పేరు చెప్పండి లో సరస్వతి పాత్రధారిణి కుమారి కె. మంజుల (గుంటూరు వైద్య కళాశాల) ఉత్తమ సహాయనటుడు: రిపోర్టర్స్ నాటికలో డైరెక్టర్ పాత్రధారి శ్రీ జి. శ్రీనివాసచంద్రమూర్తి (గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల, రాజమండ్రి) ఉత్తమ హాస్య నటుడు: సరస్వతి పేరు చెప్పండి లో తిరుపతి పాత్రధారి సీహెచ్. నాగేశ్వరరావు (వైద్యకళాశాల, గుంటూరు) స్త్రీ పాత్రలు నటించిన పురుషులలో (స్త్రీకు బహుమతి: ఉరిపికిట్టెలో కృష్ణవేణి పాత్రధారి శ్రీ రంగాచార్య (ఆయుర్వేద కళాశాల) గుంటూరు)

నాటకోత్సవములకు స్వామి శివశంకర స్వామివారు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు సభకు బహుమతి ప్రదానం చేశారు.

గోరాకు అహింసా సంస్థ ఆహ్వానం

ప్రయాణ నిధి సేకరణకు సంఘం ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 23: అమెరికాలోని బోస్టన్‌లో వచ్చే ఆగస్టులో జరిగే 1970 అంతర్జాతీయ మానవత, నైతిక వ్యవహార మహాసభకు పరిశీలకునిగాను, మహాసభలోపాల్గొనడానికి న్యూయార్క్, నైతిక సాంస్కృతిక సంఘం ఆంధ్రప్రదేశ్ సర్వోదయ నాయకుడు, నాస్తికవాది అయిన శ్రీ గోరాను ఆహ్వానించింది.

శ్రీ గోరా మిత్రులు నేపిక్కడ సమావేశమై శ్రీ గోరా అమెరికా ప్రయాణానికి నిధులను సమకూలు చేసేందుకు గోరా ప్రయాణనిధి సేకరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి శ్రీ భజారావు అధ్యక్షులుగానూ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు, శ్రీ బసవబాబూ ఆదం కార్యదర్శులుగానూ, ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న స్వీడన్ విద్యార్థివిమిన్ జోడాబిర్స్ కోశాధికారిగాను ఎన్నికయ్యారు.

శ్రీయుతులు వెలగపల్లి సత్యనారాయణ, ఎ. వెంకటేశ్వరరావు ప్రభృతులు గోరాను గురించి ప్రస్తుతిస్తూ మాట్లాడారు. శ్రీ గోరా గాంధిజీకి నిజమైన అనుచరులని వీరు పేర్కొన్నారు. నిధికి విరాళాలకై విజ్ఞప్తి చేశారు.

సామాన్యులకు విద్యావంతుల సేవ

బందరులో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వివరణ

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 23: నేడు డిగ్రీ విద్య చదివి డిగ్రీ పొందటం ఒక ఫ్యాషన్ అయింది. యూనివర్సిటీ స్థాయిలోగాని, కళాశాల స్థాయిలోగాని విద్య నార్జించిన వారు దేశానికి, సమాజానికి, దేశ అభివృద్ధికి ఏమి చేస్తున్నారని ప్రశ్నించుకోవాలి. విద్యాశాఖ విద్యపట్ల క్రింద చేస్తున్న ఖర్చులో సామాన్య పౌరుల సొమ్ము కూడా ఉన్నది. అటువంటి విద్య నార్జించినవారు ఈ సామాన్యులకు ఏమి చేయగలుగుతున్నారనేది చూస్తే ఏమీ లేదనేచెప్పాలి. దీనివల్ల విద్య అశయమే దెబ్బతిని పోవుచున్నదని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఇక్కడ రెడ్డి యూత్ పీల్ స్కూల్ జూనియర్ కళాశాలలో పేర్కొన్నారు.

రోటరీ ఇన్టర్‌నేషనల్ సభ్యురాండ్రు శ్రీమతులు తటవర్తి అచ్చమాంబ, ఎల్. జయలక్ష్మి, తుమ్మలపల్లి రాఘవకుమారి, అడపాచిద్రల ఆర్థిక సహాయం మీద రు 3 లక్షల ఖర్చుతో నిర్మించిన ఆరుబయలు థియేటరు (జూనియర్ కళాశాల ఆవరణలో) శ్రీమతి దుర్గాబాయి ప్రారంభోత్సవం జరిపారు.

ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఎం. సుగుణ స్వాగతప్రసంగం సమర్పించారు. క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి తురగాతీసీతారామమ్మ పరిచయం చేశారు. కార్యదర్శిని శ్రీమతి ఎల్. జయలక్ష్మి ఆహూతులకు, ప్రధాన అతిథికి స్వాగతం పలికారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ యిలా చెప్పారు.

నేడు కళాశాలల్లోకి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎంతమందిని చేర్చుకున్నారు? ఎంత మంది డిగ్రీలు పొందారనేది ప్రధానం కాదు. సరుకు నాణ్యతిదెంత అనేది ప్రధానంగా గుర్తించాలి. ఉత్తీర్ణుల సంఖ్య తక్కువదైనా ఎంత వరకు విద్యార్థులని అచరణలోకి తేగలుగుతున్నామనేది దృష్టిలో పెట్టుకోవాలి. జాతీయ స్థాయిలో విద్యాబడ్జెట్‌కు నేడు 1500 కోట్ల రూపాయిలకు ఎన్నో సూచనలు చేసినా, 800 కోట్లు మాత్రమే అంగీకరించబడింది. దీనితో ప్రాథమిక దశనుండి యూనివర్సిటీ స్థాయి వరకు ఎలా చేయగలం? అయితే వున్నదానితో సరిదేసుకోవాలి. అయితే ఇందువల్ల నాణ్యతలోపించకుండచేయుటకుసాధ్యంకాదు. విద్య ఆశయం మనం మరిచిపోతే పునాదితో దెబ్బతింటుంది.

నేడు విద్యగురించి విద్యార్థులకంటే సంరక్షకులే ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. పరీక్షలో కాపీకొట్టే విధానం అరికట్టటం చాలా అవసరం. ఈ విషయం బాగా విజ్ఞులు ఆలోచించాలి.

కళాశాల అధ్యాపకులు సరైన శ్రద్ధ తీసుకుని విద్యార్థులను సుశిక్షులుగా రూపొందించి, వీరి ద్వారా సామాన్య పౌరులకు విద్య, తదితర సహాయాలు సమకూర్చేలాగు కృషి జరిపించినప్పుడే విద్య ఆశయం నెరవేరుతుంది అని శ్రీమతి దుర్గాబాయి అన్నారు.

అనంతరం జూనియర్ కళాశాల వార్షికోత్సవ సభకు బహుమతి బంగారు పతకం (నుదురూరి వీరభద్రయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీ శేషగిరిరావు యిచ్చినది) కుమారి నాణికి, 12వ తరగతి 69లో ప్రథమస్థానం తెచ్చుకున్న వై. రంగనాయకమ్మకు వెండికప్పు (శ్రీమతి తురగా సీతారామమ్మ గారిచ్చినది) శ్రీమతి దుర్గాబాయి బహూకరించారు.

—:o:—

నిర్మల హైస్కూల్ వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 23: క్రీస్తుపురంలోను, విద్యాభ్యాసంలోను నిర్మల హైస్కూలు ప్రమాణాలను కృష్ణాజిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి శ్లాఘించారు.

నిన్నసాయంకాలం జరిగిన ఈ హైస్కూల్ వార్షికోత్సవ సభకు శ్రీ వెంకటస్వామి అధ్యక్షత వహిస్తూ, ఈ పాఠశాల అభివృద్ధికి తాము తమవంతు సహాయం చేయగలమని హామీనిచ్చారు.

నిర్మల పాఠశాలలో నెగ్గిన విద్యార్థులకు డాక్టర్ ఎస్.డి. సావిత్రిదేవి బహుమతులను పంచారు.

హెడ్మిస్ట్రెస్ సిస్టర్ ఏంజిలికా నివేదికను, ఫాదర్ జి. ఎం. సూత్రా, ఈ పాఠశాలను హైస్కూలుగా మార్చడానికి గత అక్టోబరులో ఉత్తర్వులు వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం 1 నుంచి 8 వ తరగతి వరకు 917 మంది విద్యార్థులు 25 మంది అధ్యాపకులు ఉన్నారని చెప్పారు.

అనంతరం లోయర్, అప్పర్ నర్సరీ విద్యార్థులు డిస్నీ సాంగ్స్, కొంతమంది పిల్లలు పాటలు పాడారు. విద్యార్థులు మర్చంట్ ఆఫ్ వెనిస్ లోని కొన్ని భాగాలను, పరీక్ష చదువులు అనే నాటికను, సుశీల అనే డాన్సు డ్రామాను ప్రదర్శించారు.

ఆస్తి పన్ను తొలగింపు: న్యాయవాదుల అభిప్రాయాలు

మద్రాసు, ఫిబ్రవరి 24: రాజ్యాంగంలో ఆస్తిపన్నును తొలగించాలా, రాజ్యాంగమును ఇందుకు సవరించటం అవసరమా అనే విషయం దేశం అంతటా ప్రస్తుతం ముమ్మరంగా చర్చించబడుతున్నది.

ఈ సమస్యపై నిల్గురు రాజ్యాంగ సమస్యలపై నిపుణులైన న్యాయవాదుల అభిప్రాయాలను పి. టి. ఐ. విలేఖరి సేకరించారు.

ఖరీదుకే తగ్గించి వేయబడిన ఆస్తిపన్నులను ఇంకా తగ్గించటం జరుగరాదని తగ్గించిన పక్షంలో అది కమ్యూనిజానికి నియంతృత్వానికి దారితీస్తుందని శ్రీ ఎస్. కె. నంబియార్ తమ అభిప్రాయం చెప్పగా, శ్రీ ఎస్. మోహన కుమారమంగళం, పార్లమెంటు సాంఘిక, ఆర్థిక అభ్యుదయాన్ని సాధించుటకు ఆస్తిపన్నును తగ్గించి వేయటం అవసరమని అభిప్రాయపడ్డారు.

రాజ్యాంగ సభ సభ్యులైన శ్రీ కె. సంతానం ప్రాథమిక హక్కులనుంచి ఆస్తిహక్కును తొలగించాలనటం "పూర్తిగా తెలివితక్కువ అన్నారు. అది అవసరం అని కొద్దిపాటి భూ పరిమితిగల రైతులలోనూ అందరి మనస్సులో భయభ్రాంతులు కల్పించటానికి యీ చర్య గురించిన ఆలోచన వ్యక్తం చేయబడిందని శ్రీ సంతానం అన్నారు.

శ్రీ జి. వసంతపాయ్ ఎమ్. ఎల్. సి. ఆస్తిహక్కులతో సహా ప్రాథమిక హక్కులను వేటివయినాగాని జాతీయ అభివృద్ధి ప్రస్తుతం చేరుకొన్న దశలో, తగ్గించటం "అవరోధ పక్షమైన స్థితిలో తొందరపడటమే కాగలదు అని అన్నారు.

బ్యాంకుల జాతీయీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఫలితంగా, యీ సమస్యదేశంలో అందరి దృష్టిలో ప్రాధాన్యంలోకి వచ్చింది.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ప్రాథమిక హక్కుల విషయంలో పార్లమెంటు కలుగజేసుకొనుటకు వీలువుంటుందా అనే ప్రశ్నకూడా తలయెత్తింది.

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల సవరణచేసే అధికారం పార్లమెంటుకు దత్తం చేయబడేవిధంగా రాజ్యాంగాన్ని సవరించుటకు పి. ఎస్. పి. నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ ప్రవేశపెట్టిన బిల్లుకు యీ సందర్భంలో ప్రాముఖ్యం వున్నది. సుప్రీంకోర్టు తనతీర్పు ద్వారా ప్రవేశపెట్టిన నిషేధాన్ని యీ బిల్లు తొలగించుటకు ఉద్దేశించబడింది.

న్యాయవాది శ్రీ ఎమ్. కె. నంబియార్ పి. టి. ఐ. విలేఖరికి యిచ్చిన ఇంటర్వ్యూలో యీ క్రింది విధంగా పేర్కొన్నారు.

"ఆస్తిహక్కును సరిగా అర్థం చేసుకోవాలంటే, ప్రస్తుత రాజ్యాంగం స్వరూపాన్ని అది ఏవిధంగా రూపొందించబడిందో ఒకసారి గుర్తుతెచ్చుకోవాలి.

"ఇప్పటివరకు రాజ్యాంగంలోవున్నది ఆస్తిహక్కు అంటమేకాకుండా, ఆస్తి ఆర్జించులకు, అదిసంపాదించుకొనుటకు, ఎక్రయాదులు చేయుటకు ప్రాథమిక హక్కు పేర్కొనబడివుంది. అయితే యీహక్కు సంపూర్ణమైనదికాదు. ఆస్తిహక్కుపై ప్రజాశ్రేయస్సు లక్ష్యంతో సహేతుకమైన ఆంక్షలను విధిస్తూ చట్టాన్నిచేసే అధికారం ప్రభుత్వానికి వున్నది.

"కాబట్టి ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరమైతే ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ఉద్దేశించబడ్డట్టయితే సహేతుకం కానుకలయిన పక్షంలో చేయబడవచ్చును. అందుచే రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు అమల చేయటానికి 31వ అధికరణం అవరోధం కాజాలదు.

"అయితే శాసనం ద్వారా తప్పించి ఆస్తిని తీసివేయటాన్ని నిషేధించే 31వ అధికరణం ఉకటివుంది. అయితే నష్టపరిహారంసూత్రాలు పాటించడంలేక తగినంత కాకపోయినా ఏదో ఒక మేరకు నష్టపరిహారం నిర్ధారించి ప్రజాశ్రేయస్సుకు సంబంధించిన అవసరాలకు ఏ ఆస్తినయినా స్వాధీనం చేసుకునేందుకు శాసన సభలకు యీ అధికరణం అధికారం కూడా ఇస్తున్నది.

"అందుకని భూసంస్కరణల అమలును రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆస్తిహక్కుని అడ్డుపడ్డదని వాదించుటకు ఆస్కారం లేదు.

"అయితే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరంలోగా, పార్లమెంటు ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించి 31 (ఎ) అధికరణం శాసనం చేసింది. ఏచట్టానికయినా రాష్ట్రపతి ఆమోదం లభ్యం అయితే, అధికరణలు 14 (చట్టం అందరికూ సమానంగా వర్తిస్తుందనే సూత్రం), 19, 31 క్రింద ఆ చట్టమును సవాలు చేయటానికి వీలులేదని యీ 31(ఎ) లో పేర్కొనబడివుంది.

"ఆదిలో యీ నిబంధన జమీందారీ ఎస్టేట్‌లకు మాత్రమే వర్తించబడింది. కాని నాల్గవ సవరణచేసి సవరణల ద్వారా 31(ఎ) అధికారపరిధి విస్తృత పరచబడింది. అన్ని వ్యవసాయ భూములకు యీ నిబంధన వర్తిస్తుందని అందులో పేర్కొనబడింది.

"ప్రస్తుతం చెప్పాలంటే ఆస్తిహక్కు నేడు పట్టణ భూములకు సంబంధించి మాత్రమే మిగిలి వున

పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి హ్యాంబర్గ్‌లో 14 న తేదీన ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

ధన్‌బాద్ గనిలో ప్రమాదం: 160 మందికి గండం తప్పిన వైనం

ధన్‌బాద్, ఫిబ్రవరి 23: పనాయక దళాలు సహాయంతో గ్రైకొన్న చర్యలు ఫలితంగా ఇక్కడ ఒక గనిలో 3 వేల అడుగుల లోతున బొగ్గు గనిలో పనిచేస్తున్న 160 మంది కార్మికులు విషవాయువు వలన ప్రాణాలు కోల్పోయే ప్రమాదంనుండి విన్న రక్షింపబడినట్లు అధికార వర్గాలవలన తెలుస్తున్నది.

గనిలో విషవాయువు వ్యాపించి కార్మికులు అతి ప్రమాదస్థితిలో పడిపోగా, 40 మందిని మాత్రమే స్పృహ లేని స్థితిలో వెలుపలికి తేగలిగారు. మిగిలిన 160 మందిని అతి ప్రమాదస్థితిలో లోపలనే ఉండిపోయ్యారు. అప్పుడు సహాయంలో రక్షక దళాలు వచ్చి వీరిని బయటకు తెచ్చారు. రక్షక దళాలు రావటం కొన్ని నిముషాలు ఆలస్యం అయితే వీరు చనిపోయి ఉండేవారని అధికారులు చెప్పారు.

180 మంది కార్మికులు గనిలో పని చేసే సైకి మస్తున్న సమయంలో అకస్మాత్తుగా కార్బన్ మొనాక్సయిడ్ వాయువు ఉద్భవించింది. కార్మికులలో 20 మంది ఎలాగో బయటకు రాగలిగారు.

గనులను తనిఖీ చేయటానికి వెళ్లిన గనుల శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ చక్రవర్తి వెంటనే సహాయక దళాలకై పంపారు. అంత వారు వచ్చి లోపల మిగిలిపోయినవారిని రక్షించారు.

ప్రమాదానికి కారణంపై దర్యాప్తు జరుగుతుందని శ్రీ చక్రవర్తి తెలిపారు.

—:o:—

హైదరాబాద్ మేయర్ అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

తీసుకొనలేదని పోలీసు అధికారి ఒకరు తెలియజేశారు.

ఉదయం నుంచి కొన్ని ప్రాంతాల నుంచి ఇళ్లపై దాడులు, బస్సులపై రాళ్ల కురిపించడం, కొన్నిచోట్ల దహనకాండ జరిగింది.

ఈనేల 1 గంటవరకు వచ్చిన వార్తలను బట్టి దాదాపు 25 బస్సులు దుండగులచేత రాళ్లదెబ్బలతో ధ్వంసం అయ్యాయని రోడ్డు రవాణాసంస్థ అధికారులవల్ల తెలుస్తోంది. వారికి అందినవార్తలనుబట్టి ముగ్గురు ప్రయాణికులు రాళ్లదెబ్బలతో గాయపడ్డారు. తమకు బస్సులు నడపడంలో పూర్తిగా రక్షణ లేనందువల్ల తాము బస్సులను నడపజాలమని బస్సుడ్రైవర్లు రోడ్డురవాణా సంస్థ అధికారులకు తెలియజేశారు. అందువల్ల 11 గంటల తరువాత చార్మినార్ నుంచి బషీర్‌బాగ్‌మీదుగా సికింద్రాబాదు, అప్జల్‌గంజి నుంచి చిక్కడపల్లిమీదుగా సికింద్రాబాదు, కోఠీనుంచి రాజీగుండ వెళ్లే బస్సులు, మరి కొన్ని రాస్తాలలోనూ సాయంత్రంవరకు బస్సులు నడపడం ఆపివేశారు. తెలంగాణా జిల్లాలలోకి వెళ్లే బస్సులు మామూలుగా నడిచే మార్గమధ్యం నుంచి పోకుండా బర్కత్‌పురా, హిమాయత్‌నగర్, లిబర్టీ మీదుగా నడిపిస్తున్నారు. ఏ ఉద్యమం వచ్చినా తమ ప్రాణంమీదపడిపోతోందని, రెండేళ్లుగా రోడ్డు రవాణాసంస్థకు ప్రభుత్వ సహాయం అనేది అందడమేలేదని, ఈ నష్టపోతున్న బస్సులు ప్రజలవని ఉద్యమకారులు అర్థం చేసుకోకపోవడం విచారకరమని రోడ్డురవాణాసంస్థ అధికారి ఒకరు విచారాన్ని వ్యక్తపరిచారు.

హబీబ్‌పేట్‌పైన ఎక్కి కొందరు కుర్రవాళ్లు "జై తెలంగాణా నినాదాలు చేశారు. పిల్లలను పాటశాలలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. కొన్ని పాటశాలలపైన రాళ్లు వేస్తున్నందువల్ల వాటిని మూసివేస్తున్నట్లు పాటశాలల అధికారులు ప్రకటించారు. బస్సులపైన అనేక ప్రాంతాలలో రాళ్లు కొట్టడం జరిగినా, 11 గంటలదాకా బాగానే నడిచాయి. రాళ్లు కొట్టడంవల్ల బస్సు డ్రైవర్లు, ప్రయాణికులు గాయపడ్డారు. బషీర్‌బాగ్‌లో ఒక బస్సుపైన పెద్దరాళ్లు విసరగా, అద్దాలు చిత్తుచిత్తు అయ్యాయి. బస్సులో ఉన్న స్త్రీకి తలపైన బలమైన గాయం తగిలింది. ఆమె ఒడిలో అప్పుడు ఒక పసిపాప కూడాఉన్నది. తలకు నెత్తురు కారుతుండగా కండక్టరు జీబురుమాలుతో కట్టుకట్టి పంపించివేశాడు.

చాలాచోట్ల రాళ్లురువ్వుతుండగా ప్రయాణికులు భయంతో బస్సులలో నుంచి దిగిపోయి చుట్టుప్రక్కల దుకాణాలలో తలదాచుకోవడం, అల్లర్లు తగ్గిన తరువాత బస్సులు ఎక్కి వెళ్లడం జరిగింది. బషీర్‌బాగ్‌లో ఒక పోలీస్ కాన్‌స్టేబుల్‌ను విపరీతంగా కొడుతూ, గుద్దుతూ, ఒక ఫర్లాంగ్ దూరం తరుముకు వెళ్లారు. అతను రోడ్డుపైన పడిపోతే అప్పుడు కూడా కాన్‌స్టేబుల్‌ను వదలకుండా బాదడం జరిగింది. ఈలోగా పోలీసులు వాన్‌లలో అక్కడకు జేరేసరికి సందులు, గొందులలోకి దుండగులు పారిపోయారు.

హైదరాబాద్‌లో ఒక న్యాయవాది స్థానంపై దాడిజరిపి, ఇంటికోసంతో వచ్చుకుపోయి, లోపలవున్న వస్తువులు కొన్నిటిని కాపీచేసి, మిగిలిన సామాను కొంత ధ్వంసం చేసి పారిపోయారు. వెళ్లేముందు కొన్ని పుస్తకాలు, కాగితాలు, బయటకు గిరవాటేసి, తగులబెట్టారు. ఆ సమయంలో ఉన్న ఒక హోటల్‌లోకి జొరబడి, తినుబండారాలు ఎత్తుకుపోయారు. అక్కడేవున్న కేంద్ర ప్రభుత్వ భూగర్భశాస్త్ర సర్వేకార్యాలయంలోకి వెళ్లి, కొన్ని తెగెయబట్టలు బయటికి తెచ్చి తగులబెట్టారు. కాగితాలు, పెన్ రికార్డులు, టెలిఫోన్ తీగెలు కూడా ధ్వీభవ్రత్తం చేశారు.

నగరంలో ఉదయం 9 గంటల నుంచి ఉద్రిక్తవాతావరణం నెలకొన్నది. హైదరాబాదులో దుకాణాలన్నీ సంధ్యాకాలం వరకు మూసివేశారు. బస్సులపైకి రాళ్లతో దాడి చేస్తుండగా డ్రైవర్లు చాలాచోట్ల బస్సు ఎక్కువ లైన్లు, రైలు పెట్టెలు అవసరం కావడంతో పాటు ఇంధనం, సిబ్బందిపైన నిర్వహణ ఖర్చులు కూడా అధికంగా వుంటాయి. అయినా దూర ప్రయాణాలతో సమానంగా 50 కిలోమీటర్ల లోపు మూడవ తరగతి ప్రయాణికులపైన రేట్లు పెంచలేదు.

అందువేత ఈ రేట్లను సవరించాలని తాను తలపెట్టానన్నారు.

మూడవ తరగతి ప్రయాణికుల రేట్లు పెంపువలవల్ల (ఆర్డినరీ మెయిల్, ఎక్స్‌ప్రెస్) 8.2ం కోట్ల రూపాయలు అదనపు ఆదాయం వస్తుంది. ఇదేమూడవ తరగతి ప్రయాణాలకులభించే ప్రస్తుత ఆదాయంలో 3.7 శాతం మాత్రమే కాగా సెకండ్ తరగతి రేట్లు పెంపు దలవల్ల ప్రస్తుత ఆదాయంపై 7 శాతం అనగా 2 కోట్ల రూపాయలు లభిస్తుంది.

సెకండ్ తరగతి ప్రయాణీకుల రేట్ల పెంపుదల మూడవతరగతి ప్రయాణీకుల రేట్ల పెంపుదలపై దాదాపు రెట్టింపు. మూడవ తరగతి ప్రయాణీకుల రేట్లపై ఆర్డినరీ పాసెంజర్ రైలుకు కనీస స్థాయిలో అంటే 20 కిలోమీటర్లవరకు టిక్కెట్టుకు 15 పైసలు, 21 నుంచి 59 కిలోమీటర్ల వరకు టిక్కెట్టుకు 10 పైసలు మాత్రమే పెంచబడింది.

మెయిల్, ఎక్స్‌ప్రెస్‌లలో రిజర్వుచేయబడని మూడవ తరగతి పెట్టెలలో రద్దీ ఎక్కువగా వుంటున్నదని శ్రీ నందా అన్నారు. ఇది తక్కువ దూరం వెళ్లే ప్రయాణీకులు మెయిల్, ఎక్స్‌ప్రెస్‌లలో ప్రయాణం చేయడం, 50 కి॥ మీటర్ల వరకు మెయిల్, ఎక్స్‌ప్రెస్‌లలో రేట్లు చాలా ఎక్కువగా వుండడం దానికి కారణమన్నారు. ప్రస్తుతం దీనికి కనీస రేటు 20 పైసలుగా వున్నది.

రద్దీ తగ్గించడానికి, దూరప్రయాణీకులకు అసౌకర్యం తగ్గించడానికి మెయిల్, ఎక్స్‌ప్రెస్‌లలో ప్రయాణానికి కనీస రేటు ఒక రూపాయికి పెంచాలని, 50 కిలోమీటర్లవరకు ఈ రైళ్లలో మూడవతరగతి ప్రయాణీకుల రేట్లు సవరించాలని తలపెట్టడం జరిగింది.

దూరప్రయాణం చేసే మూడవతరగతి ప్రయాణీగులకు ఈ సౌకర్యం కలుగచేయడం అవసరమని సభ అంగీకరించగలదన్న ఆశాభావాన్ని శ్రీ నందా వ్యక్తం చేశారు.

ఎయిర్ కండిషన్డ్ చెయిర్ కార్ రేట్లు ప్రస్తుతం రెండవ తరగతి రేట్లతో సమానంగా వున్నవని రైల్వే మంత్రి చెప్పారు. సౌకర్యాలు ఎక్కువగా వున్నందున, ఎయిర్ కండిషన్ ఖర్చు అధికమైన కారణంగా, ఎయిర్ కండిషన్ చార్జీలో రేటు కొంచెం ఎక్కువ చేయాలని తలపెట్టడం జరిగింది. అయితే ఈ పెంపుదల సవరించిన రెండవ తరగతి రేటుకంటే ఆరు రూపాయలకు ఎంత మాత్రం మించదు.

ఎయిర్ కండిషన్‌తో చెయిర్ కార్లలో మామూలుగా పిల్లలకు ఇచ్చే మినహాయింపులు ఇస్తే నిజంగా మనవో యింపులు వేటికీ అనుమతించబోరు.

ఫస్ట్ క్లాస్, ఎయిర్ కండిషన్డ్ తరగతుల రేట్లను 9 శాతం మేరకు పెంచాలని శ్రీ నందా తలపెట్టారు. రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు ఎయిర్‌కండిషన్డ్ తరగతికి 20 రూపాయలు ఎయిర్‌కండిషన్డ్ చెయిర్ కార్లకు 10 రూపాయలు రేటు పెంచాలని తలపెట్టారు.

ఢిల్లీ—అగ్రాల మధ్య నడిచే తాజా ఎక్స్‌ప్రెస్‌కు ఎయిర్ కండిషన్డ్ తరగతికి ఆయిదు రూపాయలు, ఫస్టు క్లాసుకు 2 రూపాయలు, మూడవ తరగతికి 1రూపాయి పెంచాలని తలపెట్టారు.

పిలాని రైళ్లలో ప్రయాణంచేసే ప్రయాణీకులకు నెలవారి సీజన్ టిక్కెట్ల రేటును కొద్దిగా పెంచాలని రైల్వే మంత్రి తలపెట్టారు. పిలాని సాంతాలు కాలేజీలకు కూడా సీజన్ టికెట్ల రేటును కొద్దిగా మార్పు చేశారు. ఈ మార్పువల్ల సుమారుగా 80 లక్షల రూపాయల ఆదాయం అభిస్తుందని అంచనా వేయబడింది.

ఈ ప్రతిపాదనలవల్ల ప్రయాణీకులనుంచి అదనంగా 11.25 కోట్ల రూపాయలు ఆదాయం అభిస్తుంది. ఫ్లాట్‌ఫారం టికెట్ల పెంపుదల ఖర్చు ఆదాయంవల్ల 2.25 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం అభిస్తుంది. సరుకు రవాణాపై అభిస్తే ఆదాయం 15.0 కోట్ల రూపాయల మేరకు పెరగడంతో, మొత్తం అదనపు ఆదాయం 29 కోట్ల ఆదాయం 39 కోట్ల రూపాయలు. దీనివల్ల నికర రైల్వే ఆదాయం పెరుగుతుంది. డివిడెండ్ క్రింద 167.09 కోట్ల రూపాయలు చేయాలి. దీని తర్వాత నికరపు మిగులు 24.38 కోట్ల రూపాయలు వుంటుంది. అభివృద్ధి పనులకు సాధారణ రెవిన్యూ ఖాతా నుంచి తీసుకున్నదానితో కొంత పెట్టుబడులకు ఈ మొత్తం వినియోగిస్తారు.

1969-70 లో రైల్వే ఖాతా ...

రైల్వే బడ్జెట్టు: చార్జీల పెంపు

(1 వ పేజీ తరువాయి)

తోడుగుడకు సవర్తించిన 1970—71వ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో అన్ని తరగతుల పాసింజర్ రేట్లను, రవాణా రేట్లనూ స్వల్పంగా పెంచడం ద్వారా క్రమబద్ధం చేశారు. ఇందువల్ల రైల్వేలకు అదనంగా మొత్తం రు. 39 కోట్లు ఆదాయం లభిస్తుంది.

ఈ పెంపుదలలు స్వల్పమైనవిగా కేంద్ర రైల్వే మంత్రి శ్రీ నందా అభివర్ణించారు.

రవాణాదారులు, ప్రయాణ చార్జీలు తిరిగి తరుగుబాటు చేసిన పరిస్థితిలో, 1970—71 సంవత్సరంలో రైల్వేలకు రు. 22.38 కోట్లు మిగులు ఉంటుంది. వర్తమాన సంవత్సరంలో రైల్వేలకు రు. 12.55 కోట్లు లోటు ఉంటుంది.

సరుకు రవాణాకు సంబంధించి ప్రస్తుతం ఏ స్కేల్స్(తక్కువ విలువగలసరుకు)కి మొత్తంమీద రవాణా చార్జీలు రెండు నుంచి ఐదు శాతం పెరిగాయి. ఎక్కువ దూర ప్రదేశాలకు ఈ రేట్లు పెంచేదల వారి కంత ఎక్కువగా ఉంటుంది.

300కి॥ మీటర్ల దూరం వెళ్లే ప్రయాణికులకు, బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలోని వెలసరి సీజన్ టికెట్లకు, ఇదివరకు తరగతి త్రి టైర్ స్లీపర్ క్లాసులకు, రాజధాని, తాజ ఎక్స్‌ప్రెస్ ప్రయాణ రేట్లు పెరుగుదల వర్తిస్తుంది.

త్రి టైర్‌లో చేసే ప్రయాణానికి ఇప్పటివరకు మొదటి రాత్రికి రు. 5, ఒక రాత్రి మించి చేసే ప్రయాణానికు రు. 8 లు వసూలుచేయబడి ఉన్నాయి. ఈ త్రి టైర్ స్లీపర్ ప్రస్తుత ... మొదటి రాత్రికి రు. 4, ఆ తరువాత ... ఒక్కొక్క రూపాయి ... తున్నారు.

ప్రస్తుతం ప్రతి రాత్రికి ... చేయడానికి బదులుగా 5 రాత్రికి రు. 5 లు, ఆ రాత్రికి రు. 4 వంతున ...

ఎడ్డబోగీ టికెట్లు ఖరీదును ఇరవై శాతమునుంచి 25 పైసలకు పెంచారు.

ఈ కొత్త ప్రతిపాదనలవల్ల మొత్తం రు. 39 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుంది. దీనిలో రవాణా చార్జీలను, రవాణా చేసే సామగ్రిని క్రమబద్ధం చేయడం వల్ల రు. 25.50 కోట్లు, ప్యాసింజర్ రేట్ల ద్వారా రు. 11.25 కోట్లు, ఇతర కోచింగ్ రేట్ల హెచ్చుకంవల్ల రు. 2.25 కోట్లు ఆదాయం వస్తుంది.

సాధారణ రెవిన్యూలకు రైల్వేలు ఇచ్చే వాటాను సుమారు రు. 9 కోట్లు పెంచారు. ఇందువల్ల 1970—71లో సాధారణ రెవిన్యూలకు రైల్వే మొత్తం రు. 167.09 కోట్లు ఇస్తుంది.

పాసింజర్ రేట్ల పెంపుదలలో మూడవ తరగతి (ప్యాసింజర్, మెయిల్, ఎక్స్‌ప్రెస్) రేట్ల ద్వారా రు. 8.25 కోట్లు ఎగువ తరగతుల ద్వారా రు. 2 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుంది.

తక్కువవిలువగలసామగ్రిని పంపే స్కేల్స్‌తో రవాణా చార్జీలు మొత్తంమీద రెండునుంచి ఏడుశాతంవరకు పెరుగుతాయి. తక్కువ దూరం కన్నా ఎక్కువ దూరం పంపే రవాణాలకు చార్జీలు మరికొంత హెచ్చుగా ఉంటాయి. ఖర్చులతో చార్జీలను సమన్వయం చేయడానికి ఈ హెచ్చింపు అవసరమైంది. హెచ్చు విలువగల సామగ్రిని పంపే బి స్కేల్స్‌లో ఎక్కువ దూరం పంపే సామగ్రిపై రవాణా చార్జీ పెంపుదల నామమాత్రంగా ఉంటుంది. అయితే బి స్కేల్స్‌లో తక్కువ దూరం పంపే సామగ్రిపై రవాణా చార్జీల పెరుగుదల కొంత అధికంగానే ఉంటుంది. కాని దీనిని చాలావరకు క్వింటాల్‌కు రు. 50 పైసలకు, లేదా అంతకన్నా తక్కువకు పరిమితం చేశారు. రవాణా చేసే సామగ్రి విలువతో పోలిస్తే యీ రేట్లు పెరుగుదల నామమాత్రమేనని శ్రీ నందా చెప్పారు.

బొగ్గుకు ప్రత్యేక స్కేల్

బొగ్గు రవాణాను గురించి రైల్వేమంత్రి వివరిస్తూ దీనికి ప్రత్యేక స్కేల్‌గా చార్జీ నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం బొగ్గుకు ఉన్న స్కేల్స్‌లో సుమారు రు. 5 కిలోమీటర్ల వరకు మాత్రమే పూర్తి ఖర్చును వసూలు చేస్తున్నారు. దూర రవాణా ఖర్చును తగినంతగా సమన్వయపరచేందుకు రేట్లను పెంచుతారు.

ఎ. బి. స్కేల్స్ విలీనం

ఎ, బి స్కేల్స్‌ను కొత్త స్కేల్స్‌లో విలీనం చేయాలని, స్వల్ప సామగ్రి రవాణాకు సంబంధించిన పి స్కేల్ స్థానే కొత్త స్కేల్‌ను ఏర్పాటుచేయాలని ప్రతిపాదనలు ఉన్నట్లు శ్రీ నందా తెలిపారు. దీని ఫలితంగా ప్రస్తుతమున్న 31 తరగతులు మారుగా సుమారు 30 తరగతులుకు తగ్గించబడతాయి. ప్రస్తుత రవాణా రేట్లలో మార్పిరిగానే, ఒక ప్రాతిపదిక స్కేల్ ఉంటుంది. ఏ సామగ్రికైనా రేటు ఈ ప్రాతిపదిక స్కేల్‌లో కొంత శాతం ఉంటుంది. ఎడవ తరగతిలోని సామగ్రి ప్రాతిపదిక స్కేల్‌లో 40 శాతం రేటుగా ఉంటుంది.

రవాణా చార్జీలను క్రమబద్ధం చేయడం ద్వారా 1970—71 లో రు. 25 కోట్ల ఆదనపు ఆదాయం లభించగలదని శ్రీ నందా అంచనా వేశారు.

గూడ్స్ పార్సిల్ రేట్ల మధ్య సమన్వయం ఉండడానికి, గూడ్సునుంచి పార్సిల్‌కు రవాణా మార్చకుండా నిరోధించడానికి పార్సిల్ రేట్లలో శ్రీ నందా సర్దుబాట్లను తలపెట్టారు. పార్సిల్స్ రవాణా అధికమైందని, ఆయన పేర్కొన్నారు. ఈ సర్దుబాట్లవల్ల అదనంగా రు. 2 కోట్లు రాబడి వస్తుందని భావించారు.

ప్రస్తుతం సెకండ్ క్లాస్ రేట్లతో సమానంగా ఉన్న ఎయిర్‌కండిషన్డ్ చైర్ కార్స్ రేట్లు కూడా కొద్దిగా పెంచారు. మార్పు చేసిన రెండవ తరగతి రేట్లకన్నా ఈ కార్స్‌కు రు. 6 వరకు రేటు పెరిగింది.

ఢిల్లీనుంచి మద్రాసుకు ఎక్స్‌ప్రెస్‌లో మూడవ తరగతిలో వెళ్లే ప్రయాణీకుడు ప్రస్తుతం రు. 50.90 చెల్లిస్తున్నాడు. ఇకముందు ఈ ప్రయాణీకునికి రు. 54.10 చెల్లించవలసి ఉంటుంది. ఢిల్లీనుంచి ఎక్స్‌ప్రెస్‌కు మద్రాసుకు మొదటి తరగతిలో ప్రయాణాలకు ప్రస్తుతం చెల్లించే రు. 160 కు బదులుగా ఇక ముందు రు. 171.50 చెల్లించవలసి ఉంటుంది.

రైల్వేల అభివృద్ధికి రూపాయి సేకరించడమే ఉద్దేశ్యం కారణంగా ఈ రేట్ల పెంపుదలను శ్రీ నందా సమర్థించారు. ప్రయాణీకులకు రేట్లను రవాణా రేట్లు క్రమబద్ధం చేయడాన్ని జనసామాన్యంగాని, వ్యాపారులుగాని, గట్టిగా దెబ్బతినరని శ్రీ నందా చెప్పారు.

ఇటీవలి సంవత్సరంలో చెక్కు తాళాలకు మార్పులు నిధులిచ్చిన భద్రతా ప్రయాణీకుల రేట్ల క్రమ వ్యవస్థ ప్రతిపదికపై జరిగిందని శ్రీ నందా అన్నారు. ప్రతి స్టేషన్లలోనూ, బయలుదేరే పాసింజర్ సర్వీసు ఖర్చులో మూడవవంతు, 50 కి॥ మీటర్ల లోపు ప్రయాణాలకు, మూడవ తరగతి ప్రయాణాలపై మామూలు చేసే రేటు చాలాతక్కువగా వున్నదని ఆయన అన్నారు.

మామూలు పాసింజర్ సర్వీసుల వల్ల

కొత్త రైలు ఛార్జీలు

(1 వ పేజీ తరువాయి

పైసలు పెరుగుతుంది.

గూడ్సు రవాణా

రవాణా రుసుముల ప్రతిపాదిత వ్యవస్థను, ప్రస్తుతం వున్న 9 శాతం అనుబంధ రుసుములను విలీనం చేసి, రేట్లను ఖర్చులకు అనుగుణంగా చేయడానికి, రైలురవాణా పద్ధతిలో మార్పును (అనగా తక్కువ రేట్ల రవాణా దాటవేసి పెరుగుదలను) గట్టిలోకి తీసుకువి క్రమబద్ధం చేయడ జరుగుతున్నది.

వర్గీకరణల సంఖ్యను 61 నుంచి 30కి తగ్గించడం జరుగుతున్నది.

Printed and Published for Nagesswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5220.

విజయనగరం పెన్సిల్ పోటీలు సమాప్తం

విజయనగరం, ఫిబ్రవరి 23: ఇక్కడ జరుగుతున్న 16వ అఖిల భారత పెన్సిల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిన్న సాయంత్రం ఇక్కడ ముగిసినవి. వర్షం కారణంగా విద్యుత్ మధ్యాహ్నం ఫైనల్స్ పోటీ జరగవలసిన సెమీఫైనల్స్ పోటీలో విజేతలు వారిని నిర్ణయించుకున్నారు.

పురుషుల డబుల్స్ సెమీఫైనల్స్‌లో జె. ముఖర్జీ, అక్తరాలీలు అనిల్‌రిష్యే శ్రీనివాసరావులను 6—2, 6—7 స్కోరుతో ఓడించారు.

మరొక సెమీ ఫైనల్స్‌లో నరేంద్ర సింగ్, బలరాంసింగ్‌లు వినయ్‌భవన్, పి. ఎస్. దాస్‌లను 6—2, 6—4 స్కోరుతో ఓడించారు.

పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో జె. ముఖర్జీ, నరేంద్రసింగ్‌లను 6—1, 7—5 స్కోరుతో ఓడించారు. మరొక సింగిల్స్ సెమీఫైనల్స్‌పోటీలో అక్తరాలీ, అనిల్‌రిష్యేను 6—4, 6—2 స్కోరుతో ఓడించారు.

అనంతరం జరిగిన సభకు పోలీస్ డి.ఐ.జి. శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీమతి లీలా కృష్ణమాచార్యులు ట్రాఫీలు బహూకరించారు. (స్వ.వి.)

—:o:—

రాజధానికి ముఖ్యమంత్రి రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇనేళ ఉదయం విమానంలో బొంబాయి నుంచి వచ్చారు. శాసనసభా కాంగ్రెస్ పక్ష నాయకుల, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల సమావేశానికి ఢిల్లీలో పోజరై బొంబాయి మీదుగా ముఖ్యమంత్రి హైదరాబాద్ వచ్చారు. ఢిల్లీలో జరిగిన సభల గూర్చి, త్రిదినసమంత్రిని ముఖ్యమంత్రి కలిసిన విషయాన్ని గూర్చి ప్రస్తావించగా చెప్పదగిన విశేషాలేమీ లేవని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇనేళ పది గంటలకు ఆనంద నిలయంలో కలుసుకున్నారు.

పోలీసు అధికారులకు గాయాలు

పోలీసులపై జనం రాళ్లు రువ్వడం ప్రారంభించిన అనంతరం, హెచ్చరికలు చేసి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారని పోలీసు కమీషనర్ శ్రీ అబ్దుస్ సలామ్ ఖాన్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు. పిడిగా జరిగిన ఇలాంటి రెండు సంఘటనలలో పోలీసు డిప్యూటీ కమీషనరు (శాంతి, భద్రతలు) అసిస్టెంట్ కమీషనరు (రెండవ డివిజన్), ఒక ఇన్‌స్పెక్టరు, మరొక అసిస్టెంట్ కమీషనరు, మరికొందరు ఇతర పోలీసు అధికారులు గాయపడ్డారు.

చెదురుమదురుగా బస్సులపైన రాళ్ళు పడిన కొన్ని సంఘటనలు తప్ప నగరం మొత్తంమీద ప్రశాంతంగానే ఉన్నదని కమీషనర్ తెలియజేశారు.

ఆ పైన ఇంకా ఇలా తెల్పారు: ఉదయం సుమారు 10—30 గంటలకు మేయర్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ, శాసనసభ్యుడు శ్రీ ఎం. మాణిక్యరావు, శ్రీ నాగం కృష్ణ, మరికొందరు ఇతరులు ఒక కారులో నాంపల్లి పైపునుంచి గన్‌పార్క్‌వద్దకు వచ్చారు. అదే సమయంలో సుమారు 100 మంది జనం పోలీసులపై రాళ్లరువ్వ నారంభించారు. మేయరు, తదితరులు గన్‌పార్క్‌వద్ద ఒక సందర్భాన్ని ఉంచడానికి ప్రయత్నించారు. నిషేధపు ఉత్తర్వులను ధిక్కరించినందుకు మేయరు, తదితరులను నిర్బంధంలోకి తీసుకోవడం జరిగింది. వారిని నిర్బంధంలోకి తీసుకుంటూండగా కొంతమంది జనం పోలీసులకు ఎదురు తిరిగి ఒక డిప్యూటీ కమీషనరును (శాంతి భద్రతలు) అసిస్టెంట్ కమీషనరును, (రెండవ డివిజన్) ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను గాయపరచారు. అరెస్టు చేసిన వారిని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు తరలిస్తుండగా, సుమారు 500 మంది జనం జై తెలంగాణా నినాదాలు చేస్తూ పోలీసులపై రాళ్లు రువ్వారు. ఒక పోలీసు అసిస్టెంట్ కమీషనరు, మరి కొంత మంది పోలీసు అధికారులు గాయపడ్డారు.

పోలీసులు హెచ్చరికలుచేసి, బాష్పవాయువు ప్రయోగించారు. జనసమూహంచెదరిపోయింది.



[illegible] మండలిలో (మెజారిటీ రాష్ట్రం) జరిగిన 15 వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో [illegible] చాంపియన్‌షిప్ [illegible] ట్రోఫీ ప్రదర్శించారు. ఎడమనుంచి కుడికి: (నిలుచున్నవారు) ఎమ్. [illegible] ([illegible]), జి. [illegible] దేశీశరావు [illegible]), వి. [illegible] (కూర్చున్నవారు) [illegible]), జి. సోమరాజు, కె. గోపాలరావు, [illegible]

తొలిగింటి పేనాక్షమ్మను చూశారా
పాత్ర అయిన చోసే ముద్దుముచ్చట విన్నారా—
సంబరాలరాంబాబు
శ్రీ రమణాదిత్య
ఆత్మీయులు రమణమూర్తి
శ్రీ రాజు
స్వాగతమిదివరకా

ఫిబ్రవరి 27 విడుదల!
ఫస్ట్ మ్యూజికల్ లవర్
దారాస్తా
రాజేష్ ఖన్నా
మంతాజ్
బలరాజ్ సహ్నీ
ప్రేమ్ చోప్రా
మేనీ మూవీస్
దర్శకత్వం రాజ్ ఖోస్లా సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్
శ్రీ మోటా రమణారావు

Exide
ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది
మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ మెయిన్ ఏజెంటు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకులం.
JAC-I (GEC-H) TFI

'నాకు రోజూ రాగి మొదటి ఆహారము!'



ఇనుము, క్యాల్షియమ్ మరియు అయోడిన్ తత్వములను కూడా అతను పొందునని నిలుపుకొని, అతడికి ముఖ్యమైన ఖనిజములు మరియు 11 అత్యావశ్యకమైన విటమిన్లను పొందును. ఇవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టేబ్లెట్‌లో వుంటాయి!
విమ్‌గ్రాన్‌లో మంచి ఆరోగ్యము, శక్తి మరియు ఎక్కువ సహన శక్తికి అత్యావశ్యకమైనవన్ని విటమిన్లు, ఖనిజములు వున్నాయి. ఉదాహరణకు, సరిగా రక్తము ఏర్పడుటకు, సహన శక్తి ఎక్కువగుటకు దానిలో రాగి వుంది. విమ్‌గ్రాన్‌లో ఇతర విటమిన్లు, ఖనిజములతో వుండుట వలన, అతనికి తక్కువటి చర్మము, నేత్ర దృష్టి, దృఢమైన పళ్లు మరియు ఎముకలు వున్నాయి.
ఇప్పుడు గుండ్రని ఆకారపు
ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా వుంచును
విమ్‌గ్రాన్®
వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
squibb
పారాథాయి కెమికల్స్
Shilpi VIM 4/70 TFI